18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య





www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

సోమవారం | 10 ఫిబ్రవరి 2025 | పేజీలు 13


## పరిగిలో జోరుగా
# పశు మాంసం విక్రయాలు

### ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పట్టించుకునే వారు లేరు



పరిగి మేజర్ న్యూస్: పరిగిమండల కేంద్రంలో నాలుగు షాపులు మిగతా ఉటుకూరు 1 ధనాపురం 2 గోమాంస విక్రయం ఓ లాభసాటి వ్యాపారంగా మారిపోయింది. ఎవరికీ అనుమానం రాకుండా ఇంటి నుంచే వ్యాపారం సాగిస్తున్నారు. శనివారం రాత్రి 12గంటలకు మొదలుపెట్టి పశు మాంసం కిలో రూ.250కే లభిస్తుండడంతో చాలామంది దీనిపై మొగ్గు చూపుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి కూడా ఆర్డర్లు వెల్లువెత్తుతున్నాయి. వారానికి పదుల సంఖ్యలో గోవులను వధిస్తున్నట్టు తెలుస్తోంది. కాగా నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ పశువధ కారణంగా స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు. తాము కొనుగోలు చేస్తున్నటువంటి మాంసం నాణ్యమైనదా కదా గుర్తించలేని పరిస్థితి చాలా చోట్ల చోటు

మిగతా 7లో

**ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటుగా చుట్టుపక్కల ఉన్న జిల్లాలకు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రే దిక్కు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఉన్న ఏకైక పెద్ద ఆసుపత్రి. కానీ ఇక్కడ మాత్రం కనీస వసతులు కల్పించడంలోనూ అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల కాలంలో చోటు చేసుకుంటున్న అనేక అంశాలకు సంబంధించి తీవ్రమైన విమర్శలు వెల్లు వెతుతున్నాయి. ఆసుపత్రి ప్రాంగణంలోని అత్యంత కీలకమైన విభాగం అత్యవసర వైద్య విభాగం.**

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో
# పాలన అస్తవ్యస్తం

పట్టించుకోని అధికార యంత్రాంగం




- కనీస వసతుల కల్పనకు చొరవ చూపని అధికారులు
- వారానికి ఐదు రోజులు పర్యవేక్షిస్తున్నామని ఉత్తుత్తి మాటలు
- రోగులు వారి బంధువులు తీవ్ర ఆవేదన

03

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :

**అత్యవసర వైద్య విభాగంలో బెడ్లు కరువు**

అత్యవసర సమయాల్లో ఎలాంటి ఆపద వచ్చిన అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన ప్రధాన విభాగం అత్యవసర వైద్య విభాగం. కానీ ఇక్కడ మాత్రం కనీసం బెడ్లు కూడా లేని దౌర్భాగ్యమైన పరిస్థితి కంటికి కనిపిస్తుంది. మొత్తం విభాగంలో 19 బెడ్లు ఉండగా, వాటిలో ఐదు నుంచి పది బెడ్లు మరమ్మతులకు గురయ్యాయి. వాటికి సంబంధించి ఎప్పటికప్పుడు సంబంధిత విభాగానికి సంబంధించిన వైద్యులు ఉన్నతాధికారులకు నివేదికలు అందించిన వారు కనీసం వాటి గురించి పట్టించుకున్న పాపాన పోవడం లేదు. తీవ్రమైన అనారోగ్యంతో ఆసుపత్రికి చేరుకుంటే వారికి అష్ట కష్టాలపాలు చేస్తున్నారు. ఎటు చూసినా ఇబ్బందులు కంటికి కనిపిస్తున్నాయి.



### భారీ చోరీ కేసును ఛేదించిన
# అనంత పోలీసులు

**నాలుగు ప్రత్యేక బృందాలతో నిందితుల కోసం గాలింపు**

**శ్రమించిన పోలీసులను ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ**

**ప్రత్యేక చొరవతో కేసును ఛేదించామని వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ జగదీష్**

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : నగర శివారులోని రాజ హంస స్వీట్ హోమ్స్ లో గత నెలలో జరి గిన భారీ చోరీ కేసును అనంత పోలీసులు అత్యంత ప్రతిష్టాత్మ కంగా తీసుకొని విజయ వంతంగా చేదించారు. ఈ కేసుకు సంబంధించి జిల్లా ఎస్పీ జగదీష్ ఆదివారం మధ్యాహ్నం

మిగతా 2లో

### అన్ని వర్గాల అభివృద్ధే
## కూటమి ప్రభుత్వ
# లక్ష్యం

- మండలాల్లో షాదీ మహల్ నిర్మిస్తాం
- ఎమ్మెల్యే కందికుంట

**కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్నదన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండ లాల్లో షాదీ మహల్ నిర్మాణాలకు కృషి చేస్తామని కదిరి ఎమ్మెల్యే పేర్కొన్నారు.**

తనకల్లు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని మండ్లిపల్లి మిట్ట వద్ద ఎస్ ఎం ఎన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ముస్లింలు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి విచ్చేసిన కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ కు ఘన స్వాగతం

05



**జాతి పురోగతి. సాధించాలంటే సంప్రదాయ పద్ధతులను ఆధునిక జీవన విధానాన్ని కలగలపి జీవించాలని బంజారాలకు మర్గోపదేశం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహరాజ్. ఆయన 1739 సంవత్సరాల క్రిందట జన్మించి ఎన్నో మహిమలు చూపారని కథనం, సుగాలి, జాతి జాగృతి కోసం ఆరాటపడిన మహోన్నత వ్యక్తి గా గుర్తింపు పొంది బంజారాల చేత పూజలు అందుకుంటున్న సంత్ సేవాలాల్ మహరాజ్ జయంత్యుత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు..**

గుత్తి, మేజర్ న్యూస్

**13వ తేది నుంచి 15వరకు సేవాలాల్ 286 జయంత్యుత్సవాలు..**

## బంజారాల ఆధ్యాత్మిక క్షేత్రం..
# సేవాఘడ్..



**సేవాఘడ్ విశిష్టత..**

గుత్తి మండల కేంద్రానికి 15కిలోమీటర్ల దూరంలో ఉన్న చెర్లోపల్లి గ్రామం వద్ద రంజీత్ నాయక్ తాండలో గిరిజనులు ఉండేవారు.వారు రాజ ప్రసాదానికి అవసరమైన పాలను.అందజేసేవారట అ తాండకు పెద్ద దిక్కు గా బీమ్లానాయక్ ఉండేవారు.తనకు ధర్మణీబాయితజ వివాహం జరిగి 12 సంవత్సరాలైనా సంతాన బాగ్యం కలగకపోవడంతో బీమ్లానాయక్ అలోచించసాగడు. అ తర్వాత దేవతల వరప్రసాదంతో 1739 సం ఫిబ్రవరి 15 న రంజీత్ నాయక్ తాండలో సెవాలాల్ బాయి జన్మించారు.సెవాలాల్ జన్మనంతరం.

03

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తిరణాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వైఎన్ఆర్



గార్లదిన్నె,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోటంక గ్రామంలో కొండలో వెలిసిన శ్రీ గుంటి కింద సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాఘమాసం రెండోవ ఆదివారం కావడంతో జిల్లా నలుమూల నుండి వచ్చిన భక్తులకు గార్లదిన్నె క్రీస్తు శేషులు వెంకటరెడ్డి రిటైర్డ్ టీచర్ జ్ఞాపకార్థం భార్య వెంకట సుబ్బమ్మ వారి కుమారులు కొండారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అనంతపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మరియు అనంతపురం రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి చేతుల మీదుగా ఆదివారం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎన్ఆర్ మాట్లా డుతూ.. ఒక స్ఫూర్తిగా నిలిచిన మా నాన్న ఆశయాలను బతికించాలని తపనతో సేవా కార్యక్రమాలు చేస్తున్న అని ఆయన తెలిపారు.

## సేవాలాల్ జయంతి ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ



పామిడి, మేజర్ న్యూస్ : గుత్తి మండలంలోని సేవాఘడ్ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల పోస్టర్లను డీటీడ బ్ల్యూఓ రామాంజనే యులు, ఏపీ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ రమేష్నాయక్ ఆధ్వర్యంలో గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకూ మూడు రోజుల పాటు సేవాలాల్ జయంతి ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఉత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. గిరిజనులు ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో సింగిల్ విండో మాజీ డైరెక్టర్ మల్లికార్జున నాయక్, గుండాల తండా ఫీల్డ్ అసిస్టెంట్ ప్రకాష్ నాయక్, వెంకటేష్ నాయక్, నక్కలదొడ్డితండా శ్రీనివాసనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ భరోసా

**జబర్దస్త్ టీమ్ సభ్యుల చేతుల మీదుగా విద్యార్థికి రూ.30,000ల ఆర్థిక సాయం**

శెట్టూరు, మేజర్ న్యూస్ : కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ కూతురిని చదివిస్తున్న నిరుపేద కుటుంబానికి మాస్టారు భరోసా దొరికింది. వివరాల్లోకి వెళ్తే... శెట్టూరు మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన ఈడిగ రమేష్,ఈడిగ తిమ్మక్క కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరి కుమార్తె ఈడిగ జ్యోతి గుత్తి గేట్స్ కాలేజ్ లో బిటెక్ 2వ సంవత్సరం చదువుతోంది. కళాశాల ఫీజు కట్టలేక ఇంటివద్దనే ఉంటుంది గ్రామం యువకుల ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించగా స్పందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ భరోసా కల్పించడంతో మొన్న కళాశాలకు వెళ్ళింది. ఆదివారం కళాశాల ఫీజు రూ.30,000ల జబర్దస్త్ టీం అప్పారావు, నవీన్, పవన్ నాయక్, అదుర్స్ ఆనంద్, షేకింగ్ శేషు చేతుల మీదుగా జ్యోతి తల్లి తండ్రులైన ఈడిగ రమేష్, ఈడిగ తిమ్మక్కలకు చెక్‌ను అందజేశారు.



జబర్దస్త్ టీమ్ సభ్యులు మాట్లాడుతూ ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సేవపై ప్రశంసలు కురిపించారు. మీ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సాయం మా ద్వారా ఒక నిరుపేద విద్యార్థికి అందించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. మీరు చేస్తున్న సేవలకు మేము ఫిదా అయ్యామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ సురేష్ కుమార్, కోశాధికారి అబ్దుల్ వాహబ్, కార్యదర్శి హరీష్, సభ్యులు తిప్పేస్వామి, సాయినాథ్, మహలింగ ఉపాధ్యాయులు అశోక్ కుమార్, రాము, ఆదిఆంధ్ర తిప్పేస్వామి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## 20 తులాల బంగారు నగలు చోరీ





పామిడి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పామిడిలోని వెంగమనా యుడు కాలనీలో శనివారం రాత్రి ఓ ఇంట్లో చోరీ జరిగింది. పోలీసుల వివరాల మేరకు...పట్ట ణంలోని వెంగమనా యుడు కాలనీకి చెందిన శ్రీనివాసరెడ్డి ఫోటో గ్రాఫర్గా జీవనం కొనసాగిస్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి శనివారం కసాపురం ఆంజనేయ స్వామి దేవస్థానంకు వెళ్లాడన్నారు. ఇదే అదునుగా భావించిన దుండగులు ఇంటికి తాళం పగులగొట్టి ఇంటిలోకి చొరబడ్డారన్నారు. బీరువా తలుపులు పగులగొట్టి అందులోని 20 తులాల బంగారు ఆభరణాలను అపహరించారన్నారు. విషయం తెలు సుకున్న గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులు సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. బాధి తునితో వివరాలు ఆరా తీశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## యువతి ఆత్మహత్య



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : నగర శివారులోని ఉప్పరపల్లి ఎస్సీ కాలనీలో కడపల శిరీష (21) అనే యువతి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. తన ఇంట్లో ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో విషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి ఇటుకలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## భారీ చోరీ కేసును ఛేదించిన అనంత పోలీసులు



▸▸ మొదటి పేజీ తరువాయి

నగరంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రత్యేకంగా మీడియా సమావేశాన్ని నిర్వహించారు. మధ్యప్రదేశ్ కు చెందిన ప్రత్యేక గ్యాంగ్ ఈ చోరీకి పాల్పడిందని ఆయన స్పష్టం చేశారు. వారి నుంచి బంగారు వజ్ర ఆభరణాలు నగదు సెల్ఫోన్ 3 ద్విచక్ర వాహనాలు, చోరీకి వినియోగించిన ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్ కు చెందిన అత్యంత వెనుకబడిన గ్రామానికి చెందిన ప్రత్యేక బృందం ఈ చోరీలో ప్రధాన పాత్రను పోషించిందని వారు చోరీలే తమ వృత్తిగా చేసుకొని జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని నాలుగు ప్రత్యేక బృందాలను నియమించి మధ్యప్రదేశ్ లోని కుగ్ గ్రామానికి వెళ్లి అత్యంత చాకచక్యంగా నిందితులను పట్టుకున్నామని తెలియజేశారు. ఈ చోరీకి మొత్తం 5 మంది నిందితులు పాల్పడ్డారన్నారు. వారిలో ముగ్గురిని ప్రస్తుతం అరెస్టు చేసినట్లు తెలిపారు. మిగతా ఇద్దరిని కూడా త్వరలోనే పట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు. వీరిపై ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తమిళనాడు కర్ణాటక తో పాటుగా గుజరాత్ తదితర ప్రాంతాలలో పెద్దపెద్ద చోరీలకు పాల్పడిన కేసులు ఉన్నాయని తెలిపారు. వీరిని పట్టుకునేందుకు వారి గ్రామానికి వెళ్ళిన సమయంలో అనేక సమస్యలను ఎదుర్కోవడం జరిగిందన్నారు. వీటిలో భాగంగా వారి గ్రామానికి చెందిన వరు పూర్తి సహకారాన్ని అందిస్తున్నారని పోలీసులపై దాడులకు పాల్పడడం వారిపై దాడులకు పాల్పడడం ఇబ్బందులకు గురిచయడం గ్రామస్తుల ప్రధాన విధి అని తెలిపారు. దీంతో నిందితులను పట్టుకునేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. ఈ కేసులో అత్యంత కీలకంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించి వారికి రివార్డులను అందజేశారు. విలువైన వస్తువులు ఆభరణాలు ఇళ్లలో ఉంచి వెళ్లేవారు లాక్డ్ మానిటరింగ్ హౌస్ సిస్టం ను సద్వినియోగం చేసుకోవాలని పోలీసులకు సంబంధి సమాచారాన్ని తప్పనిసరిగా తెలియజేయాలని ఆయన సూచించారు.




**ఈ ఆరుగురు వ్యాపారులు ఎవరు..?**

**అసలు వీరి ప్రస్థానం ఎక్కడి నుంచి మొదలైంది..? వీరి వెనక ఉండి నడుపుతున్నది ఎవరు..? ఏం మాట్లాడినా ఆ ప్రజా ప్రతినిధి మాకు తెలుసని చెప్పడం వెనుక ఆంతర్యమేమిటి..? పక్కా ఆధారాలు.. ఫోటోలతో సహా**

**మరో కథనంలో..**

ఆ ఆరుగురి కనుసన్నల్లో సాగుతున్న దందా

తెలిసినా తెలియనట్టు వ్యవహరిస్తున్న అధికారులు...

నామమాత్రంగా పోలీస్ విజిలెన్స్ దాడులు

# అనంతలో చెలరేగిపోతున్న బియ్యం మాఫియా..



**అనంతపురం మేజర్ న్యూస్**

అనంతపురం జిల్లాలో రేషన్ బియ్యం మాఫియా చెలరేగిపోతోంది. అక్రమ రవాణా దారులకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుండడంతో జాతీయ రహదారి మీదనే యదేచ్ఛగా ఈచర్ల రూపంలో క్వింటాలకు క్వింటాళ్లు రాష్ట్ర సరిహద్దు దాటిపోతున్నాయి. అనంతపురం నగరంలోని పాతూరు రాణి నగర్, భవాని నగర్, వినాయక నగర్, సంగమేశ్వర సర్కిల్, హౌసింగ్ బోర్డ్, నాయక్ నగర్, విజయనగర కాలనీ, ఆకుతోటపల్లి, పంగల్ రోడ్డు, శారదానగర్, ఎర్నాల కొట్టాల, కళ్యాణ్ దుర్గం బైపాస్ బైరవ నగర్ సాయి నగర్, చిన్మయి నగర్ అరవింద్ నగర్ విద్యుత్ నగర్ ముండా నగర్ అంబేద్కర్ నగర్ పిలిగుంట్ల కాలనీ టీవీ రామకృష్ణ కాలనీ గుత్తి రోడ్డు ఫస్ట్ రోడ్డు నుంచి ఆరవ రోడ్డు తదితర కాలనీలో ఈ ప్రధాన వ్యాపారులైన ఆరుగురి కనుసన్నల్లో దాదాపు 20 నుంచి 30 మంది వరకు ఇళ్ల వద్దకే వెళ్లి నామమాత్రపు దరకు బియ్యాన్ని సేకరిస్తున్నారు. అలా సేకరించిన బియ్యాన్ని కొద్దిగా పాలిష్ చేసి ఈచర్ వాహనాలకు లోడ్ ఎత్తి జాతీయ రహదారి 44 మీదుగానే రాష్ట్ర సరిహద్దులను దాటిస్తున్నారు. అనంతనగరంలో సాగుతున్న ఈ వ్యవహారం పట్ల పోలీస్ విజిలెన్స్ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని.. కేవలం నామమాత్రపు చర్యలు మాత్రమే ఉండడం వల్ల బియ్యం అక్రమ రవాణా దారుల ఆగడాలు మితిమీరి పోయాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా... సివిల్ సప్లైస్ అధికారులతో పాటు పోలీస్ విజిలెన్స్ అధికారులు కఠిన వైఖరి అవలంబించాల్సిన అవసరం ఉంది.

### శ్రీ గుంటి కింద సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



గార్లదిన్నె మేజర్ న్యూస్ :మండలం, పరిధిలోని కోటంక గ్రామంలో వెలిసిన గుంటి కింద సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తిరణాల సందర్భంగా మాఘమాసం రెండోవారమ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గోని, స్వామి వారిని దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజల అందరి పై స్వామి వారి కృప, ఆశీస్సులు ఉండాలని ఆమె కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ముంటిమడుగు కేశవరెడ్డి, మండల కన్వీనర్ పాండు, కోటంక సుబ్బు, గాండ్ల విశాలాక్షి , శాలిని , బీసీ బాబు, చంద్రశేఖర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## 8నెలల్లో 48మందికి

# 66.62లక్షల సాయం

**ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి మనసుకు నిదర్శనం**

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**8వ విడుతలో 9మందికి 9లక్షల 30 వేల రూపాయల చెక్కులు అందజేత**

**గత ఐదేళ్లలో సీఎంఆర్ఎఫ్ వచ్చిన దాఖలాలు లేవన్న ఎమ్మెల్యే**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** గత ఐదేళ్లలో సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందాలంటే నెలల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగిన వెంటనే సాయం చేస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. టిడిపి అర్బన్ కార్యాలయంలో ఇవాళ 8వ విడత సీఎంఆర్ చెక్కులు ఆయన పంపిణీ చేశారు. మొత్తం 9మంది లబ్ధిదారులకు 9లక్షల 30వేల రూపాయల విలువ చేసే చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న వారు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. వారి ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత 8 నెలల్లో 8 విడతల్లో 48మందికి 66.62 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ కింద అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సాయం అందిందన్నారు. అడిగిన వెంటనే స్పందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు కష్టం ఉందంటే ఒక క్షణం కూడా ఆలోచించకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో సీఎంఆర్ఎఫ్ వచ్చిన దాఖలాలే కనిపించలేదన్నారు. కూటమి వచ్చాక నెలకు 10 మంది చొప్పున సిఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందుతోందన్నారు. దరఖాస్తు చేసుకున్న నెల రోజులకే చెక్కులు వస్తున్నాయన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. 1వ తేదీన 98 శాతం పింఛన్లు ఇంటి వద్దకే వెళ్లి అందజేస్తున్నామన్నారు. గతంలో వాలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేసి అవినీతికి తెర లైపారన్నారు. త్వరలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే 200 అన్న క్యాంటీన్లు వచ్చాయని.. త్వరలో మరో 200అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తీయార్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి నాయకులు గోపాల్ గౌడ్, వేలూరు మారుతి కుమార్ నాయుడు, మనోహర్, పోతుల మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బంజారాల ఆధ్యాత్మిక క్షేత్రం.సేవాఘడ్..

▸▸ మొదటి పేజీ తరువాయి

అయన తండ్రి బీమ్లానాయక్ గ్రామంలో ఒక నాయకు వ్యవహరిస్తు గిరిజనులకు అండగా ఉంటు కట్టపై కూర్చుని పంచాయతీ తీర్పులు చేప్పే వారని కథనం. అ కట్టనే బీమ్లానాయక్ కట్ట అని పిలుస్తారు.. కట్టకు ఎదురుగా ఉన్న బావి లో అక్కమ్మగార్లు స్నానం చేయడంతో ఆ బావిని పవిత్ర కళోకుండ్ అని పిలుస్తారు.ఈ కళోకుండ్ దగ్గర దండం మోరో మాత (మారెమ్మదేవత) గుడి ఉంది. కాలక్రమేణా పెరిగి పెద్దవాడైనా సెవాలాల్ బాయి దేశ సంచారం చేసి వేల్లిన ప్రతి చోట అనేక మహిమలు తో అకట్టుకునేవారు.అలయ సమీపంలో కళోకుండ్ బావిలో సెవాలాల్. మహరాజ్ పుణ్యస్నానం అదరిం చినట్లు బంజారాల విశ్వాసం.అక్కడ స్నానం చేసిన అనంతరం బీమ్లానాయక్ కట్టపై ఆశీస్సులై సెవాలాల్ తన బోధనలు చేసినట్లు వారి.నమ్మకం.వారి నమ్మకం వాటి ఆధారంగా రూ.కోటి రూపాయల వ్యయంతో అక్కడ అలయాన్ని నిర్మంచారు. 2000 సంవత్సరాలలో మొదటి. సారి సెవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు.అప్పటి నుండి ప్రతి.ఎటా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు.ప్రస్తుతం సెవాలాల్ అలయం సమీపంలో కోటి వ్యయంతోమాత జగదాంబ అలయాన్ని నిర్మించారు..అదేవిధంగా అలయ చుట్టు ప్రక్కల విశ్రాంతి గదులు సమావేశ హాల్ తో పాటు ఏన్నో అభివృద్ధి ట్రస్టు సభ్యులు పనులు చేపట్టారు..

### మందిరం ఏర్పాటు కు రంజీత్ నాయక్ కృషి..

ఒకప్పుడు కొండగుట్టలు బండరాళ్లతో నిండిన ప్రదేశం.బంజారాల అరాధ్యదైవంసంత్ సెవాలాల్. మహరాజ్ పుట్టిన గడ్డ కావడంతో సేవాఘడ్ నేడు పవిత్రతత స్థలంగా మారింది.చరిత్ర అధారాలతో సెవాలాల్. మహరాజ్ అలయ నిర్మణానికి బంజారా నాయకుడు రంజిత్ నాయక్ విశేష కృషి చేశారు.ఇక్కడ గుడి నిర్మణానికి బంజారాల ను ఏకం చేసి విరాళాలు సేకరించి గుడి నిర్మాణానికి శ్రీకారం చూట్టారు .అయన కృషి తోనే నేడు సెవాలాల్ మహరాజ్ జయంత్యుత్సవాలు ఎటా వైభవంగా నిర్వహిస్తున్నారు.సెవాలాల్ ట్రస్టు అద్యక్షుడిగా అయన అలయాన్ని ఎంతజ అభివృద్ధి చేశాడు..అయన మరణాంతరం అయన సతీమణ చంద్ర కళా రంజీత్ నాయక్ .ట్రస్టు అద్యక్షులుగా సేవలు చేసినట్లు తేలిపారు...ప్రస్తుతం సెవాలాల్ ట్రస్టు అద్యక్షుడు జగన్నాద్ రావు కోశాధికారి రవీంద్ర నాయక్ .కేశవనాయక్.అశ్వర్థ నాయక్ ట్రస్టు తరుపున అలయ అభివృద్ధి కృషి చేస్తున్నారు...

### ఈ నేల 13 నుంచి 15 వరుకు జయంత్యుత్సవాలు..

గుత్తి మండలలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ సేవాఘడ్ లోఈ నేల 13 వ తేదినుండి 15 వరకు మూడు రోజులు శ్రీ సంత్ సెవాలాల్ మహరాజ్ 286 జయంత్యుత్సవాలు.విజయవంతం చేయాలని ట్రస్టు ఉపాధ్యాక్షులు కేశవ నాయక్ జనరల్ సెక్రటరీ అశ్వర్థ నాయక్ పిలుపునిచ్చారు. మాత జగదాంబ అలయ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నాట్లు జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా గోడ పత్రికలు విడుదల చేశారు. అంతేకాకుండా సెవాలాల్ జయంత్సోవాలకు ఆంధ్ర తో పాటు కర్ణాటక మహరాష్ట్ర తేలంగాణ తో అయా ప్రాంతాలనుంచి బారీగా భక్తులు విస్తున్నా నైపద్యంలో ఈ ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ అయా శాఖల ఆధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.13వ తేది సెవాలాల్ ఉత్సవాలు ప్రారంబమవుతాయి.14న సాయంత్రం అమ్మవారి పల్లకి ఉత్సవంతో ప్రారంబమవుతారన్నారు.15న మహభోగ్ తో ముగుస్తాయన్నారు. సెవాలాల్ ఉత్సావాలపై సేవాఘడ్లో ట్రస్టు ఆద్యుక్షులు. జగన్నాథ్ రావు ఉపాధ్యాక్షులు కేశవనా యక్. వర్కింగ్ ప్రసిడెంట్ రవీంద్ర నాయక్.జనరల్ సెక్రటరీ అశ్వర్థ నాయక్. ఆర్డిఓ శ్రీనివాసులు. డియస్పి శ్రీనివాసులు తహశీల్దార్. డి ఓబులేసు మునిసిపాలిటి కమీషనర్ జబ్బర్ మీయా .సిఐ వేంకటేశ్వర్లు. ఏస్ ఐ.సురేష్ గుంతకల్లు అయా శాఖల ఆధికారులు ఏర్పాట్లు పరివేక్షిస్తున్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పాలన అస్తవ్యస్తం

▸▸ మొదటి పేజీ తరువాయి

### పట్టించుకోని అధికార యంత్రాంగం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే ప్రధాన విభాగంలో అనేక సమస్యలు తలెత్తుతున్న వాటి గురించి కనీసం పట్టించుకునే నాథులే కరువయ్యారు. కేవలం చుట్టపు చూపుగా వ్యవహరిస్తూ ఆసుపత్రి వ్యవహారాన్ని అస్తవ్యస్తంగా మార్చారని తీవ్రమైన విమర్శలు వెళ్ళు వెతుతున్నాయి. ఆసుపత్రి కేంద్రంలో వసతుల కల్పనకు సంబంధించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అధికార యంత్రాంగం ఈ అంశంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. అనేక నివేదికలు సమర్పించిన వాటిని పెడచెవిన పెట్టి ఆసుపత్రిని పూర్తిగావ్యవహారాన్ని దిగజార్చి వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.

### సమస్యలు పరిష్కరించని రౌండ్స్ ఎందుకు

వారానికి ఐదు రోజులు సంబంధిత ఉన్నతాధికారులు ఆయా విభాగాలను కేవలం గుర్రానికి రెండు పక్కల అడ్డమైన తెరను వేసి ఎలాగైతే వెళ్తారో అదే తీరుతో ఇక్కడి ఉన్నతాధికారులు ఆయా విభాగాలను కేవలం నామమాత్రంగా పరిశీలిస్తున్నారు. వారానికి ఐదు రోజులు ఆయా విభాగాలను పరిశీలిస్తూ రౌండ్స్ వేస్తున్నామని కలరింగ్ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. రోజురోజుకు ఆసుపత్రిలో సమస్యలు తాండవిస్తున్న కనీసం వాటి గురించి పట్టించుకునే నాథులే కరువయ్యారు. ఎటు చూసినా ఇబ్బందులు పెద్ద ఎత్తున వస్తున్న వాటిపై కనీసం కనికరం కూడా లేకుండా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం వీటిపై చొరవ చూపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## జీడిపల్లి రిజర్వాయర్ నుంచి శీర్పి చెరువుకు నీరు విడుదల చేసిన అధికారులు, నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో రైతుల అభ్యర్థన మేరకు జీడిపల్లి రిజర్వాయర్ నుంచి శీర్పి చెరువుకు కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. మండలటిడిపి నాయకులు కన్వీనర్ ప్రసాద్ మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప, సునీల్, శ్రీనాథ్, లక్ష్మన్న తదితరులు మరియు అధికారులతో కలిసి అంకంపల్లి గ్రామ సమీపంలో లిఫ్ట్ పంపు ద్వారా శీర్పి కాలువకు ఒక పంపుతో నీటిని విడుదల చేశారు. శీర్పి చెరువులో నీరు లేకపోవడంతో రైతులతో పాటు జీవాలకు నీటి కష్టాలు ఎదురయ్యాయి. ఈ విషయాన్ని నాయకులు పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకుపోవడంతో సంబంధిత హంద్రీనీవా అధికారులతో మాట్లాడి కాల్వకు నీళ్లు విడుదల చేసినందుకు ఏర్పాటు చేశారు. అందుకు నాయకులు, గ్రామాల రైతులు మంత్రి కేశవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం జీడిపల్లి రిజర్వాయర్ నుంచి 50 క్యూసెక్కుల నీటిని కాలువలు విడుదల చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కన్వీనర్ ప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, శ్రీనాథ్ వెంకటాద్రిపల్లి సునీల్, లక్ష్మన్న గుంతకల్ డివిజన్ హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీనివాస్ నాయక్, కృష్ణదాస్ గుప్తా, సర్ఫరాజ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ పరీక్షలు

### 500 మంది విద్యార్థులు హాజరు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణంలోని 10 వ తరగతి విద్యార్థులకు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)ఆధ్వర్యంలో స్థానిక మోడల్ స్కూల్లో ఆదివారం ప్రజ్ఞ వికాస్ మాదిరి(మోడల్) పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా రాయదుర్గం ఎంఈఓ-2 వెంకటరమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగిశివ, యూటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎంఎల్. శ్రీనివాస్, నాగేంద్ర, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు ఆవుల మనోహర్ ప్రశ్నాపత్రాలు విడుదల చేశారు. ఎంఈఓ 2 వెంకటరమేష్ ఇన్విజిలేటర్ గా పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించారు. ఫబ్లిక్ పరీక్షలంటే భయం పోగొట్టుకోవాలని, 10వ తరగతి విద్యార్థులకు ఈ మాదిరి పరీక్షలను నిర్వహించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎంఈఓ2 అన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు సమస్యలపై పోరాటాలే కాకుండా విద్యార్థుల చదువుకు ఉపయోగపడే విధంగా ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మొత్తం 500 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ తెలియజేశారు. విద్యార్థుల్లో పరీక్షల భయం పోగొట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా యూటిఎఫ్ తో కలిసి ఈ ప్రజ్ఞ వికాస్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు కూడా ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్ఎఫ్ఐ మహిళ నాయకులు సుకన్య, లక్ష్మీ ,భువన, వైశాలి, సంధ్య, సౌమ్య, కీర్తన, రూప, లక్ష్మి, అంకిత, ఆశ, దుర్గమ్మ, అంజలి, సౌజన్య ఎస్ఎఫ్ఐ నాయకులు వలి, గణేష్, ఆదర్శ్, గౌతమ్, వీరేష్, వంశీ, రాము, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## హీరేహాళ్ బీరప్ప స్వామి గుడిలో గుప్త నిధుల కోసం గుర్తుతెలియని దుండగులు తవ్వకాలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బీరప్ప స్వామి గుడి ఆలయం వెలుపల గుర్తు తెలియని దుండగులు గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ తతంగమంతా శనివారం అర్ధరాత్రి జరిగినట్లు అక్కడున్న గ్రామస్తులు, భక్తాదులు తెలిపారు. హీరేహాళ్ మండల కేంద్రంలోని గుప్త నిధుల కోసం అకాంతులు వేట కొనసాగడం వెనక అంతర్యం ఏమిటని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏ అర్ధరాత్రి చోట గుడిలో మాయమవుతున్నాయో, దుష్ట చతుష్టామి లక్షణాలతో విర్ర విగుతున్న ఆగనుత్ల పట్ల పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## త్రుటిలో తప్పిన ప్రమాదం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామ సమీపంలో వెంకట్రామ్ రెడ్డి తోట దగ్గర విద్యుత్తు లైను బస్సుకు తగలడంతో కరెంటు ఫోల్ విరిగి పెద్దిలైన్ మీద వైర్లు పడడంతో వైర్లు మెరుపులకు రవలు డిపి సమీపంలో పడడంతో మంట వ్యాపించి అక్కడ కాలిపోవడం జరిగిందని లేదంటే బస్సు మీదకు వైర్లు పడి ఉంటే పెను ప్రమాదం సంభవించేదని రైతులు వాపోయారు. చిన్న లైను వైర్లు బస్సులు తగులుతాయని మూడు నెలల నుంచి గ్రామస్తులు, రైతులు విద్యుత్ అధికారులకు తెలపడం జరిగిందని కానీ విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో ప్రమాదం జరిగిందని రైతులు వాపోయారు. ఉదయం 10గంటల బస్సు నక్కలపల్లి గ్రామం నుంచి రాయదుర్గం పోతూ ప్రమాదం సంభవించిందని, ప్రమాదం జరగడంతో బస్సు కూడా మధ్యాహ్నం నక్కలపల్లి గ్రామానికి రాకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్తు లైను సరిచేయాలని రైతులు, గ్రామస్తులు కోరడమైనది.

### రౌడీషీటర్లు, పాత కేసుల్లో ఉన్న నిందితులకు పోలీసులు కౌన్సిలింగ్

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలో రౌడీ షీటర్లు, పాత కేసులో ఉన్న నిందితులకు పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. మీ ప్రవర్తనపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందని, ఏలాంటి గొడవలకు వెళ్లిన, సమస్యలు సృష్టించిన, ప్రేరేపించినా కారణమైనా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సత్ప్రవర్తనతో నడుచుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు.

# అసిస్టెంట్ ప్రొఫెసర్ సంతకం ఫోర్జరీపై నోరు మెదపని వైద్యాధికారులు

**కనీసం పరిశీలించకుండా పీజీ విద్యార్థి మృతి చెందినట్లు నిర్ధారణ**

**అరచేతిలో కనికట్టు చూపుతున్న వైద్యాధికారులు**

**బాధ్యులపై చర్యలకు వెనుకంజ**




**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. కృష్ణంరెడ్డి పల్లికి చెందిన జె వెంకటేష్ అనే వ్యక్తి ఆసుపత్రి నుంచి మెరుగైన వైద్య సేవల కోసం బయట ఆసుపత్రికి వెళ్ళగా, కనీస అవగాహన లేకుండా తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మృతి చెందాడని నివేదికలలో వ్యవహారాన్ని నడిపించి మృతి చెందినట్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ కు సంబంధించిన సంతకాన్ని పీజీ విద్యార్థి ధ్రువీకరణ చేస్తూ అతని సంతకాన్ని ఇతను చేసి అత్యంత దౌర్భాగ్యంగా వ్యవహరించిన తీరు తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. ఇందులో భాగంగా సంబంధిత వ్యవహారానికి సంబంధించి ఆసుపత్రికి అన్ని తానై వ్యవహరించే ఉన్నతాధికారిని పెద్ద ఎత్తున చక్రం తిప్పి మొత్తం వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరించిందని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత సిబ్బంది ఇతర వైద్యులపై కనీస చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా ఈ వ్యవహారం అత్యంత దౌర్భాగ్యానికి గురిచేస్తుంది. కనీస అవగాహన లేకుండా సంబంధిత రోగి మృతి చెందాడ లేదా అని చూసుకోకుండా కళ్ళు మూసుకొని ఇతర అసిస్టెంట్ ప్రొఫెసర్ కు సంబంధించిన సంతకాన్ని ఎలాంటి అవగాహన లేని వైద్య విద్యార్థి ఏ పరిస్థితుల్లో సంతకం చేశడు అనేది ప్రస్తుతం ఉత్పన్నమవుతున్న ప్రశ్న. దీనికి సంబంధించి సమాధానం చెప్పాల్సిన అధికారులు కనీసం ఆ విషయం జరగలేదు అని ఎలాంటి అంశాన్ని బయటికి రాకుండా పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మార్చేసి వ్యవహారాన్ని చక్కబెట్టామని దౌర్భాగ్యంగా వ్యవహరిస్తున్న తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**విధులలో ఎందుకింత నిర్లక్ష్యం**

సంబంధిత వ్యక్తి మృతి చెందాడ లేదా నివేదికలు అందించే సమయంలో కనీసం చూసుకునే అవగాహన కూడా లేకుండా విధులు నిర్వహిస్తున్న సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోకుండా ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారని తీవ్రమైన విమర్శవెల్లు ఎత్తుతున్నా యి. ఇందులో అత్యంత కీలకంగా వ్యవహరించిన ఉన్నతాధికారిని మొత్తం చక్రం తిప్పి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇలాంటి తరుణంలో తప్పిదాలు రోజు రోజు పెరిగిపోతున్న నేపథ్యంలో కనీసం వాటిపై చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో అవినీతి అక్రమాలు చిట్టా బయట పడుతుందనే భయపడి ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితికి దిగజారారని విమర్శిస్తున్నారు.

## ఘనంగా రమాదేవి అంబేద్కర్ జయంతి వారోత్సవాలు

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహం నందు ఆదివారం రమాదేవి అంబేద్కర్ వారోత్సవాలను బహుజన ప్రజా పరిరక్షణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కె. ఆర్ హరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రమాదేవిల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ప్రసన్నకుమారి, విద్యార్థినులు, నాయకులు వేణు, ఈశ్వర్, చిన్న, దిల్షాద్, నసీమా తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

**లేపాక్షి, మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి దేవాలయం లో ఈనెల 25 నుండి మార్చి 1వ తేదీ వరకు జరిగే మహా శివరాత్రి ఉత్సవాలను అందరూ కలిసి విజయవంతం చేద్దామని ఆలయ చైర్మన్ కరణం రమానందన్ తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక లేపాక్షి ఆలయ ఆవరణం నందు మహా శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశంను నిర్వహించారు. 26 శివరాత్రి రోజు రాత్రి ప్రజలను ఆకర్షించే విధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. 27న జరిగే బ్రహ్మ రథోత్సవం రోజున రథోత్సవం నచ్చే భక్తులకుఅవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 28 రాత్రి జరిగే పూల పల్లకి, కీలు గుర్రాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలు విజయవంతం కావడానికి అందరి సహాయ, సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## భక్తులకు సకల వసతులు కల్పించండి..

**అశ్వర్థ నారాయణ, చక్ర భీమ లింగేశ్వర స్వామి తిరుణాల అట్టహాసంగా జరగాలి**

**ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి సీనియర్ నాయకులు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** తాడపత్రి నియోజకవర్గంలోని చిన్న పప్పూరులో వెలసిన శ్రీఅశ్వర్థ నారాయణ స్వామి, చక్ర భీమ లింగేశ్వర స్వామి తిరుణాల మాఘమాసాన్ని పురస్కరించుకొని అట్టహాసంగా జరుగుతోంది. ఈ తిరుణాళ్లకు వచ్చే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా సకల వసతులు కల్పించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం ఆయన తిరుణాల జరుగుతున్న ప్రాంతాల్లో పర్యటించారు. దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అదనపు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. అంగళ్లు ఎక్కడపడితే అక్కడ పెట్టరాదని ఒక వరుస క్రమంలో భక్తుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.




**ఫీజుల దాహంతో ప్రైవేట్ కార్పొరేట్ ఇంటర్మీడియట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విచక్షణ రహితంగా వ్యవహరిస్తున్నాయి.**

# ఫీజ్ డ్యూ.. నో ఎగ్జామ్..

**విద్యార్థుల తల్లిదండ్రులను ముప్పుతిప్పలు పెడుతున్న ఇంటర్ విద్యాసంస్థల యాజమాన్యాలు...**

**ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరు కానివ్వమని బెదిరింపులు...**

**నేటి నుంచి జనరల్ ప్రాక్టికల్స్ పరీక్షలు ప్రారంభం...**

**ఆర్ఐఓ ఆదేశాలు బుట్ట దాఖలు...!! జిల్లా కలెక్టర్ అయిన స్పందిస్తారా..?**

**పలుమార్లు ఫోన్ చేసినా స్పందించని ఆర్ఐఓ..**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** నేటి నుంచి ఈనెల 20వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జిల్లాలోని 149 జూనియర్ కళాశాలలకు సంబంధించి 73 పరీక్షా కేంద్రాల్లో ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే ఇప్పటికే అనేకమంది విద్యార్థులకు సంబంధించి ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరయ్యేందుకు అనుమతి ఇవ్వకపోవడం గ్రహనీయం. అయ్యా.. పబ్లిక్ పరీక్షలు ముగిసేలోపు బకాయి ఉన్న ఫీజు మొత్తం చెల్లిస్తాము తమ పిల్లలకు పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని కాళ్ల వేళ్ళ పడుతున్నా.. బ్రతిమిలాడి బంగ పోతున్నా... ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు కనికరించడం లేదు.

**ఫీజుల వేధింపులు తాళలేకపోతున్న తల్లిదండ్రులు..**

ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపించిన నేపథ్యంలో ఎంతో ప్రశాంతంగా పరీక్షలను రాయాల్సిన విద్యార్థుల మనసులో ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజుల దాహంతో అలజడి సృష్టిస్తున్నాయి. తల్లిదండ్రులను వేధింపులకు గురి చేస్తున్నాయి. ఔను.. ఇది ముమ్మాటికీ నిజమే. అనంతపురం నగరంలోని **శ్రీ చైతన్య, నారాయణ వంటి కార్పొరేట్ కళాశాలలే కాదు ఎస్ఆర్, వివేకానంద, ఎస్వి, గీతం, గాయత్రి, శారదానగర్ ఐదో క్లాస్ శ్రీసాయి** తదితర ఇంటర్మీడియట్ విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు మొత్తం ఫీజు చెల్లించాల్సిందే అని డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థులను తరగతుల బయట నిలబెడుతున్నారు. ఫలితంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజుల వేధింపులను తాళలేక అధిక వడ్డీలకు అప్పుల పాలవుతున్నారు.

**ఆర్ఐఓ ఆదేశాలు బుట్ట దాఖలు.. జిల్లా కలెక్టర్ అయిన స్పందిస్తారా..?**

ఎవరైనా ఫీజుల కోసం విద్యార్థులు వారి తల్లిదండ్రులపై ఒత్తిడి చేసినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని **కంటి తుడుపు చర్యగా మాత్రమే ఆర్ఐఓ ఇచ్చిన ఉత్తర్వులు బుట్ట దాఖలయ్యాయి. వాస్తవమే... చిత్తశుద్ధి లేకుండా ఇంటర్మీడియట్ యాజమాన్యాల ఫీజుల ధనదాహానికే అడ్డుకట్ట వేయాలని ఉత్తర్వులు ఇస్తే ఏంటి ఇయ్యకపోతే ఏంటి..?** ఉత్తర్వులు ఇచ్చి రమారమి వారం రోజులు కావస్తున్న ఇంతవరకు ఒక్క కళాశాల యాజమాన్యంపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు కదా.. కనీసం క్షేత్రస్థాయిలో పర్యటించి హెచ్చరించిన పాపాన కూడా పోలేదు. ఆర్ఐఓ ఉదా సీనతే ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల విచ్చలవిడి తనానికి కారణమవుతుందన్న ఆరోపణలకు సమాధానం జిల్లా ఉన్నతాధికారులే చెప్పాలి. **మరి ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తల్లిదండ్రుల పక్షాన నిలిచి స్పందిస్తారా..?** ఆర్ఐఓ వివరణ కోసం నేటి దినపత్రిక సూర్య ప్రతినిధి పలుమార్లు కాల్ చేసినా ఆయన అందుబాటులోకి రాలేదు.



Forwarded

తేది: 04-02-2025

ప్రచురణా అంశము

అనంతపురము జిల్లాలోని అన్నీ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యలకు మరియు ప్రిన్సిపాళ్ళకు తెలియచేయడం ఏమనగా రాబోయే ప్రయోగ పరీక్షలకి సంబంధించి విద్యార్థులను మభ్యపెట్టి అనవసరమైన ప్రలోభాలకు గురిచేసి ఎక్కువ మార్కులు వేయిస్తామని విద్యార్థుల నుండి లేదా వారి తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఈ కార్యాలయమునకు ఫిర్యాదు అందినది కావున జిల్లాలోని అన్నీ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యలకు మరియు ప్రిన్సిపాళ్ళకు తెలియచేయడం ఏమనగా ఎటువంటి ఫిర్యాదు అయిన ధృవీకరించబడినచొ చట్టరీత్య తగు చర్యలు తీసుకొని కళాశాల గుర్తింపును రద్దు చేయుటకు సిఫార్సు చేయబడునని తెలియచేయడం అయినది.

ఇట్లు

(యం. వెంకటరమణ నాయక్)
కన్వీనర్ &
ప్రాంతీయ పర్యవేక్షణాధికారి,
ఇంటర్మీడియట్ విద్యామండలి,
అనంతపురము.

గమనిక: ఇది ప్రకటన కాదు.

8:30 pm

**ఈనెల నాలుగో తేదీన కనీసం ఉత్తర్వులు కూడా ఇవ్వకుండా పత్రికలకు మాత్రమే వాట్సప్ టెక్స్ట్ రూపంలో ఆర్ఐఓ విడుదల చేసిన ప్రకటన..**

## నేడు. మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**హాజరుకానున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూ స్:** మండల కేంద్రంలోని తాసి ల్దార్ కార్యాలయం నందు సోమ వారం 9.30 గంటల నుంచి 1.00 వరకు జరిగే మీ కోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మె ల్యే కార్యాలయ సిబ్బంది ఓ ప్రకట నలో పేర్కొంది. ఈ కార్యక్రమా నీకి శింగనమల ఎమ్మెల్యే బండా రు శ్రావణిశ్రీ పాల్గొంటా రు. ఈ కార్యక్రమంలో ప్రజలు, టీడీ పీ, కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొని ప్రజా సమస్యలపై అర్జీలు ఇవ్వాలని కోరుతున్నాము. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఓ ప్రకటనలో కోరారు.

## అన్ని వర్గాల అభివృద్ధే
# కూటమి ప్రభుత్వం లక్ష్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

పలికి ముస్లిం మత పెద్దలు, ఇమామ్ మౌజన్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ఏ ఒక్క వర్గానికి కూటమి ప్రభుత్వం అన్యాయం చేయదని ముస్లిం మౌజాన్లతో పాటు, హిందూ దేవా లయాలో పురోహితులకు, చర్చి పాస్టర్లు కూడా ఇచ్చిన మాటను నిలబెట్టుకో పోతుందన్నారు. నియోజకవర్గంలో ప్రతి మండలంలో షాదీమహల్ నిర్మాణం పూర్తిచేసే బాధ్యత తీసుకుంటామన్నారు. మసీదుల నిర్మాణం ప్రహరీ గోడ నిర్మాణం, ముస్లింలకు స్మశాన వాటిక తదితర అంశాలపై త్వరలో ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. మైనార్టీల కోసం తెలుగుదేశం ప్రభుత్వం హజ్ యాత్ర లక్ష రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు పిల్లల చదువులకు, మహిళలకు దుల్హన్ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. మైనార్టీ యువతల వివాహానికి ఇచ్చే దుల్హన్ పథకానికి పదవ తరగతి పాసై ఉండా లని నిబంధనతో వైకాపా ప్రభుత్వం నీరుగాడ్చిందన్నారు. బిజెపి పార్టీతో తెలుగుదేశం పార్టీ కలిసి ముస్లింలకు అన్యాయం చేస్తుందనే దుష్ప్రచారాలు నమ్మొద్దన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలోనే ముస్లింల సంక్షేమ కార్యక్రమాలను అమలుపరుస్తున్నామనే విషయం ప్రతి ఒక్కరూ తెలుసుకో వాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అండతో రాష్ట్ర రాజధాని నిర్మాణంతోపాటు పోలవరం నిర్మాణం కూడా కొనసాగుతుందన్నారు. కదిరి నియోజకవర్గంలో ముస్లింలు అత్యధికంగా ఉన్నారని ప్రతిపక్షంలో ఉన్న ప్పుడే ఒక ఎకరా స్థలంలో షాది మహల్ నిర్మించామని, కులా లకు మతాలకు అతీతంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఐదు సంవ త్సరాలు పాలించిన వైసీపీ



ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడమే కాక అప్పుల పాలు చేయడంతో అభివృద్ధి కొంటుపడిందన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను అభినందించి ప్రభుత్వాన్ని ముం దుకు నడపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మైనార్టీ లతోపాటు కార్యక్రమా నికి వచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు సానుభూతిపరులకు తదితరులకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కొర్తికోట మాజీ సర్పంచ్ మస్తాన్ వలి విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కదిరి తెదేపా పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, మండల కన్వీనర్ రెడ్డిశేఖర్ రెడ్డి , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు మస్తాన్ వలి, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు సోంపాలెం నాగభూ షణ, మహిళా నాయకురాలు తోట సరోజమ్మ, శోభారాణి, మాజీ ఎంపీటీసీ రెడ్డప్ప రెడ్డి, మహమ్మద్ అలీ,నౌషాద్ మౌలానా, మహబూబ్ బాషా, దస్తగిరి, జియా వుల్ల, హిదయతుల్లా, మస్తాన్ ఫకీర్ సాబ్, మాజీ ఎంపీటీసీ మంజునాథ్, రమణయ్య తిరుమలయ్య గారిపల్లి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందు, ఓబులేసు చంద్రప్ప ముస్లింలు, మహిళలు, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఛాన్స్‌లర్ల నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ లకు ప్రాధాన్యత కల్పించాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని యూనివర్సిటీల వైస్ ఛాన్సర్ల నియామకలలో ఎస్సీ, ఎస్టీలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టి గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శివి.ఎం.రవిశంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నగరంలోని ఎన్జీవో హెూం లో జరిగిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలు దాదాపు 25 శాతం జనాభా ఉందని, 25% జనాభా మేరకు మొత్తం 26 యూనివర్సిటీల గాను ఆరు యూనివర్సిటీలకు తక్కువ కాకుండా వైస్ ఛాన్సర్లుగా ఎస్సీ, ఎస్టీల ప్రాధాన్యత ప్రాతినిధ్యం ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని నమ్ముతున్నామని తెలిపారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 164 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాల లో ఎస్సీ, ఎస్టీలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలని స్పష్టంగా చెబుతోందని, అలాగే ఆర్టికల్ 15 ప్రకారం ఏదీ సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల పౌరులు లేదా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కోసం రాష్ట్రం ఏదైనా ప్రత్యేక నిబంధనను చేయకుండా నిరోధించదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం పాటిస్తూనే భావిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా సంఘం నాయకులు, ఆర్ట్స్ కాలేజ్ డిగ్రీ లెక్చరర్ సుగప్ప పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కోదండ రామాలయం వద్ద ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని అల్లా పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చౌడంపల్లి గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ కోదండ రామాలయం వద్ద ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా పురోహితుల శ్రీ పంచరత్న సురేష్ శర్మ, హర్షవర్ధన్ స్వామి, సంతోష్ స్వామి, మహేష్ స్వామిలు గావించారు. అలాగే హెూమాలు యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, గంగ పూజ, పుణ్యాహమ్, కలశ స్థాపన, రక్షాబంధం, వేదపారాయణం, పున పూజ, మృత్య కాపూజలు, పంచ గవ్య, ప్రోక్షణ, ప్రాసన, శ్రీ గణపతి, హనుమ, నవగ్రహ హెూమాలను ఘనంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వేలాది మంది భక్తుల తో పండక వాతావరణం నెల కొంది. గ్రామస్తులంతా, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్నా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## హెడ్ కానిస్టేబుల్ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

### ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి రత్న



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లోని హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ నారాయణ నాయక్ (హెచ్‌సి 21) ఆదివారం పుట్టపర్తి మండలం పెదవల్లి గ్రామంలో ప్రభుత్వ లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. పుట్టపర్తి మండలం పెదబల్లి గ్రామానికి చెందిన ఇతను 1993లో పోలీస్ కానిస్టేబుల్ గా చేరి వివిధ ప్రాంతాలలో విధులు నిర్వహించారు. పదోన్నతితో హెడ్ కానిస్టేబుల్ గా అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు. మృతుడికి భార్య శాంతాబాయి, కుమారుడు, కూతురు ఉన్నారు. స్వగ్రామంలో జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో అనంతపురం టూ టౌన్ సిఐ శ్రీకాంత్, పుట్టపర్తి రూరల్ ఎస్సై లింగన్న, పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్య కుమార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, హరినాథ్ , లక్ష్మీనారాయణ, గాండ్ల హరినాథ్, సిబ్బంది బ్యాచిమేట్లు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను పట్టించుకోని కూటమి ప్రభుత్వం

### - వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపిక



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** రైతుల సమస్యలపై హిందూపురం వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త టి.ఎన్.దీపికమ్మ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో పట్టపగలే 9 గంటల సేపు ఉచిత కరెంట్ అందించే వారమని కానీ ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెల్లవారు 3 నుండీ ఉదయం 9 గంటల వరకూ మరియు సాయంత్రం 3గంటల నుండీ 6గంటల వరకూ కరెంటు ఇస్తున్నారని, దీనివల్ల రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. రాత్రి వేళల్లో కరెంటు ఇస్తే రైతులు తమ పంటను కాపాడుకునేది ఒక ఎత్తు అయితే విషసర్పాలతో చాలా ఇబ్బందిగా మారిందన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో రైతులకు పెట్టుబడి సహాయం కింద ఏడాదికి రూ.13,500లను క్రమం తప్పకుండా చెప్పిన సమయానికి రైతుల ఖాతాలకు డబ్బులను నేరుగా వేసిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఇప్పుడు పరిస్థితి చూస్తే చాలా దయనీయంగా మారింది. రైతుల బాధలను పట్టించుకునే నాథుడే లేక వారు విలవిలాడుతున్నారు. గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల ఆర్.బి.కె ద్వారా ధాన్యం కొనుగోలు చేసి వారికి సరైన గిట్టుబాటు ధర అందించి, దళారీల వ్యవస్థను లేకుండా చేసిన ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని అన్నారు. గత ప్రభుత్వంలో మట్టి నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపి మట్టిలో ఏదైనా లోపం ఉంటే దానికి అడ్వైసరీ కమిటీల ఏర్పాటు చేసి తద్వారా తగిన సలహాలు సూచనలు రైతలకు ఇస్తూ వేసిన పంటలకు సరైన మందులు, సత్తువలు వేయాలని తెలియజేసేవారు. ఈ - క్రాప్ ఇన్సూరెన్స్‌లు రద్దు, పొలంబడి కార్యక్రమం రద్దు చేసి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా రైతులకు ఏ ఒక్క సహాయం కూడా చేయకుండా పంగనామాలు పెడుతున్నారు. దేశానికి వెన్నెముక అయినటు వంటి రైతులను మోసం చేస్తే వారు పడే వేదన, బాధ మనకే తగులుతుందని హేద్దేవా చేశారు. చంద్రబాబు ఇప్పుడైనా రైతుల బాధలను అర్థం చేసుకుని మీరు చెప్పిన సూపర్ సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## రొళ్ల మండలంలో అగ్ని ప్రమాదానికి గురైన వక్క తోట..



**రొళ్ళ, మేజర్ న్యూస్:** మండల పరిధిలో గల దాసప్ప పాలెం గ్రామంలో నివాసం ఉంటున్న రైతు నాగరాజు కు చెందిన వక్క తోటకు సమీపంలో ఆదివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు ఎండు గడ్డికి నిప్పు పెట్టడంతో గడ్డి తో పాటు పక్కనే ఉన్న వక్క తోట మొత్తం కాలి బూడిదైపోయింది. అనంతరం బాధిత రైతు నాగరాజు ఆవేదన వ్యక్తం చేస్తూ వక్క తోట కాలిపోవడంతో 40 నుండి 50 వేల వరకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వము మరియు సంబంధిత అధికారులు స్పందించి నష్టపరిహారం అందేలా చూడాలని బాధిత రైతు నాగరాజు విజ్ఞప్తి చేశాడు.

## ఒరిగిపోయిన విద్యుత్ స్తంభం

### ఎప్పుడు కూలుతుందోనని కాలనీ వాసుల ఆందోళన



**కదిరి రూరల్, మేజర్ న్యూస్:** కదిరి పట్టణ సమీపంలోని మూర్తి పల్లి దేవానంద్ కాలనీ వద్ద విద్యుత్ స్తంభం బండలపై ఒరిగి పోయింది. ఓ యజమాని తన స్థలానికి చుట్టూ నల్లబండలతో కంచ వేసుకోగా కంచె పక్కనే విద్యుత్ స్తంభం ఉంది. ఆ స్తంభం ప్రస్తుతం బండలపై వాలిపోయింది. బండలు కాస్త విరిగిపోతే స్తంభం నేల కూలడం ఉండడం ఖాయమనిపిస్తోంది. నిత్యం విద్యుత్ ఉంటుందని, స్తంభం విరిగి కింద పడితే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఆ కాలనీవాసులు వాపోతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వరిగిపోయిన విద్యుత్ స్తంభం వద్ద మరో స్తంభాన్ని ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును జాతీయ సెలవు దినంగా ప్రకటించాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల సందర్భంగా జాతీయ సెలవుదినంగా ప్రకటించాలని గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల గోడ పోస్టులను విడుదల చేశారు. అనంతరం గిరిజన ప్రజా సమాఖ్య (జిపిఎస్)జాతీయ ఉపాధ్యక్షుడు జి. మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అయినప్పటికీ నేటికీ గిరిజనులు, బంజారాలలో దుర్భర పరిస్థితిని అనుభవిస్తున్నారు.నేటికి కూడా దేశంలో బంజారా, గిరిజనులు కూడు, గూడు, నీడ కోసం పరితపిస్తున్నారే తప్ప, రాజ్యాంగంలో కల్పించినటు వంటి హక్కులలో విద్య, వైద్య, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో పూర్తిగా వెనుకబడి ఉన్నారని వారు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపుగా గిరిజనులు ఆదివాసీలు 40 లక్షల మంది దాకా నివసిస్తున్నారు. రాజ్యాంగ ఫలాలను పూర్తిగా అందడం లేదని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. తండా,ఎరుకుల కాలనీలలో కనీస సౌకర్యాలు కల్పించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సాకే ఆనంద్, జాతీయ సలహాదారులు డి. నారాయణస్వామి నాయక్, ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శాంత కుమార్, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డీకే రామలింగం, ఆర్.ఈ.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు రాళ్లపల్లి చంద్రశేఖర్, నరసింహులు, సాకే పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ధర్మవరం ఎంప్లాయిస్ షటిల్ టోర్నమెంట్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా లాయర్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్మవరం ఎంప్లాయిస్ మెగా షటిల్ టోర్నమెంట్ ను పట్టణంలోని కళా జ్యోతిలో నిర్వహించడం జరిగింది. ఆదివారం నాడు టోర్నమెంట్ ముగిసింది. ఈ టోర్నమెంట్లో మొదటి విజేతలు పోలీస్ టీం కృష్ణమోహన్ మరియు రాజా లకు గొర్తి భారతీదేవి శ్రీ గొర్తి సుధాకర్ నాయుడు కుమారుడు గొర్తి హర్ష వర్ధన్ చేతుల మీదుగా పదివేల రూపాయలు మరియు మెమొంటో ఇవ్వడం జరిగింది. రెండవ విజేతగా ఉపాధ్యాయులు హనుమంత్ రెడ్డి శ్రీనివాసులు లకు పల్లెం కృష్ణ ఐదువేల రూపాయలు మరియు మెమొంటో ఇవ్వడం జరిగింది. ఈ టోర్నమెంట్ పాల్గొన్న క్రీడాకారులందరికీ వైఎస్ ఎల్ ఎంటర్ప్రైస్ ఎర్రజోడు చంద్రశేఖర్ మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్ర జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆదిశేషు కళాజ్యోతి కమిటీ ఉపాధ్యక్షులు రామకృష్ణ బార్ అసోసియేషన్ సెక్రటరీ విజయ రాఘవేంద్ర ఆల్ ఇండియా లాయర్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగస్తులు నిత్యం పని లో భాగంగా ఒత్తిడి గురవుతుంటారు ఇలాంటి ఆటలు టోర్నమెంట్లు నిర్వహించడం వల్ల మానసిక ఒత్తిడి నుంచి తట్టుకొని ఆరోగ్యవంతమైన ఆహ్లాదకర వాతావరణంలో ఇలాంటి క్రీడ వల్ల ఉద్యోగస్తులు మరింతగా అభివృద్ధి చెందుతారని అలాగే ఒక కమ్యూనిటీ ఉద్యోగస్తులందరూ ఇలా ఆటలు ఆడడం వలన మంచి పరిణామం ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రవీణ్ నరసింహమూర్తి కరీం నూర్ మహమ్మద్ అలాగే కళాజ్యోతి కమిటీ వారు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడం మా అదృష్టం

**- రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడం మా అదృష్టంగా భావిస్తున్నామని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరము రోటరీ క్లబ్, శంకరా కంటి ఆసుపత్రి-బెంగళూరు, జిల్లా అందత్వ నివారణ సంస్థ -శ్రీ సత్యసాయి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు చింతలూరు సత్య నారాయణ భార్య కీర్తిశేషులు చిందలూరు పద్మావతమ్మల జ్ఞాపకార్థం కుమారులు కోడళ్ళు (సత్య కృపా సిల్క్స్-ధర్మవరం) నిర్వహించడం పట్ల రోటరీ క్లబ్ తరఫున కృతజ్ఞతలను తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. ప్రతి శిబిరము దాతల సహాయ సహకారములతో నిర్వహిస్తున్నామని, తెలిపారు. ఉచిత వైద్య చికిత్సలతో పాటు శిబిరానికి వచ్చిన వారందరికీ కంటి వైద్యులు డాక్టర్ హేమంత్ పరీక్షలు నిర్వహించారని, ఇందులో 96 మంది రోగులు రాగా 73 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం డాక్టర్ తో పాటు క్లబ్బు కమిటీ వారు కూడా కంటిపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఉచిత వైద్య చికిత్సలు, ఉచిత వసతి, ఉచిత రవాణా సౌకర్యం, ఉచిత ఆపరేషన్, ఉచితంగా కంటి అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీర్ క్లబ్ ఐఎస్ఓ రాజేశ్వరి, నరేందర్ రెడ్డి, బండారు చలం, కొండయ్య, సత్రశాల ప్రసన్నకుమార్, శివయ్య, గట్టు హరినాథ్, బి. శ్రీనివాసులు, పెరుమాళ్ళ దాస్, జయచంద్ర, మనోహర్ గుప్తా, బత్తలపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోండి - ఆర్డీవో



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** డివిజన్ పరిధిలోని ఏడు మండలాలలో భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీసేవ, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తుల స్వీకరణ జరుగుతోందని తెలిపారు. వేగంగా ప్రామాణికమైన విధానాన్ని అందుబాటులోకి తెచ్చే విధంగా రెవెన్యూ యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. డివిజన్ పరిధిలో అభ్యంతరము లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి మరో కీలకంగా ముందడుగు వేయడం జరిగిందని తెలిపారు. దీనివల్ల నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే పంపిణీ చేస్తామని తెలిపారు. 450 గజాలకు మించిన ఆక్రమణలో ఎవరు ఉన్నప్పటికీ బేసిక్ ధరకు ఐదురెట్లు 100 శాతము రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకోవలసి ఉంటుందని తెలిపారు. అర్హుల జాబితా ఖరారు అయిన తర్వాత ఆ వివరాలను తహసిల్దార్ల కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ లో కార్యాలయాల వద్ద పంపడం జరుగుతుందన్నారు.

# సూపర్ సిక్స్ అంటూ నట్టేటముంచిన ప్రభుత్వం - ఉష్శ్రీ చరణ్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు సూపర్ సిక్స్ బతకాలకు ప్రజలను ఆకర్షితులకు గురిచేసి నట్టేట ముంచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని వైసిపి జిల్లా అధ్యక్షురాలు, నియోజకవర్గ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మేకలపల్లిలో కాఫీ విత్ వైసీపీ లీడర్స్ కార్యక్రమంను నిర్వహించి ప్రజలను పలకరించిన మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ ఉదయమే గ్రామంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటిస్తూ కూటమి ప్రభుత్వంఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని ఇంతవరకు అరకొర కూడా నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ వైఎస్సార్ ప్రభుత్వాన్ని న్ని ఎద్దేవా చేయడమే పనిగా పెట్టుకుని ముందుకు సాగుతున్నారని తెలియజేశారు. 8 నెలలకి ఎందుకు ఓటేశామని ప్రజలు ఆలోచనలో పడిపోయారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉమాకాంత్ రెడ్డి, జయశంకర్ రెడ్డి, జడ్పిటిసి డిసి అశోక, కన్వీనర్ గజేంద్ర. టౌన్ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు మంజునాథ్, గుడిపల్లి కళ్యాణ్,ఆదినారాయణ రెడ్డి, పరంధామ, కంబాలప్ప, ముద్దప్పకుంట కిష్టప్ప, సూర్య ప్రతాప్ రెడ్డి, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మ చొరవతో తీరిన విద్యుత్ కష్టాలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గాంధీ నగర్లో ఆదివారం విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేయించారు కూటమి నేతలు, గత పాలకుల నిర్లక్ష్యంతో తమ కాలనీకి విద్యుత్ సమస్య ఉందని కన్వీనర్ సిద్దలింగప్ప, హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్ళారు కాలనీ వాసులు, వెంటనే ఈ సమస్యను మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే, మంత్రి విద్యుత్ అధికారులతో మాట్లాడి హుటాహుటీన పలు కాలనీలకు విద్యుత్ స్థంభాలు పంపించారు. ఆదివారం గాంధీనగర్ లో నూతన విద్యుత్ స్థంభాలను దగ్గరుండి ఏర్పాటు చేయించారు. కూటమి నేతలు, కాలనీ వాసులు సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు వడ్డే సూరి, చాకార్లపల్లి శ్రీరాములు, మండల తేదేపా కార్యదర్శి సూర్యనారాయణ, నియోజకవర్గ తేదేపా కార్యదర్శీ శివశంకర యాదవ్, మద్దిలేటి, హేమంత్ తదితరులు పాల్గోన్నారు.

## గ్యాంబ్లింగ్‌పై ఉక్కు పాదం మోపిన డిఎస్పీ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం సబ్ డివిజన్లో అసాంఘిక కార్యకలాపాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్న పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు పేకాటరాయులను పట్టుకున్నారు. ధర్మవరం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ బి హేమంత్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందం ధర్మవరం పట్టణంలోని గుడ్ షీట్ కొట్టాల ప్రాంతంలో శంకర్ రెడ్డి స్కూల్ వద్ద సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద నుండి రూ. 27,320ల నగదును సీజ్ చేశారు. ధర్మవరం సబ్ డివిజన్లో ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలైన గ్యాంబ్లింగ్, మట్కా, మరియు ఇతర అక్రమ కార్యకలాపాలపై కట్టుదిట్టమైన నిఘా ఉంచబడుతోంది. ఈ సందర్భంలో సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డి.ఎస్.పి హేమంత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఏలాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఆసక్తి చూపకుండా చట్టాన్ని గౌరవించాలని సూచించారు.

## 5 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

**-రూ.27,320**
**నగదు స్వాధీనం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని గూడెడెకొట్టాల శివారు ప్రాం తంలో పేకాట ఆడుతున్న ఐదు మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 27,320 నగదును స్వాధీనం చేసుకున్నట్టు టూటౌన్ ఎస్ఐ విజయానాయక్ తెలిపారు. గూడెడెకొట్టాల శివారులో పేకాట ఆడుతున్న సమాచారం రావడంతో డీఎస్పీ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడులునిర్వహించి పేకాట ఆడుతున్న ఐదు మందినిఅరెస్టు చేశామన్నారు.

## జనసేన పార్టీలోకి
## వైసీపీకి చెందిన 50 కుటుంబాల చేరిక



**ధర్మవరం మేజర్ న్యూస్:** మండలంలో నాగలూరు గ్రామంలోని వైసీపీకి చెందిన 50 కుటుంబాలు జనసేన పార్టీ రాష్ట్ర ప్రదానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి సమక్షంలో ఆదివారం జనసేనలోకి చేరారు. వీరందరికి ఆయన పార్టీ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. నాగలూరుకు చెందిన ప్రకాశ్ రెడ్డి, చిన్నపక్కీరప్ప, రాజారెడ్డి, గోవిందరెడ్డి, అనిల్, నితీశ్, లింగమయ్య,వెంకటరాముడు, కదిరప్ప, సాయికుమార్, నాగేంద్ర, గంగాద్రి, నరసింహుడు, శివయ్య, రమణ, ఆం జనేయులు,జయసింహారెడ్డి తదితరులకు చిలకం మధు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... డిప్యూటి సీఎం పవన్కల్యాణ్ సిద్దాంతాలను నచ్చి పార్టీలోకి చేరినట్టు వారు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి అం దరు కృషిచేయాలని చిలకం మధు సూదన్ రెడ్డి సూచించారు.

## పరిగిలో జోరుగా పశు మాంసం విక్రయాలు

▸▸ మొదటి పేజీ తరువాయి

చేసుకుంటుంది అలాంటి వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వ్యాపారులు కనీస ప్రమాణాలు పాటించకుండా నాణ్యత లేని మాంసం విక్రయాలు సాగిస్తు డబ్బులు దండుకుం టున్నారు. వీటితోపాటు జివాలను వధించే ప్రదేశాల్లో శుభ్రత పాటించకపోగా అపరిశుభ్రమైన నీటితో జీవన దట్టాలను శుభ్రం చేయడం. రోగాల భారీన పడిన జీవాల వధించి వాటిని రాత్రికి రాత్రే అన్ని చోట్లకి చెరవేసి మాంసాన్ని విక్రయించి జనాల నుంచి డబ్బు గుంజుతున్నారు ఇంత జరుగుతున్నా ఇదేంటి అని ప్రశ్నించేవారు కరువయ్యారు.పశువధ శాల నిర్వహణకు 2003 గోవధ చట్టం ప్రకారం అనుమతులు తీసుకోవాలి. కానీ ఇక్కడ నిబంధనలు అమలవుతున్న దాఖలాలు లేవు. ఇష్టారాజ్యంగా పశువుల గొంతులను కోస్తున్నారు. స్థానికంగా ఉన్న వాళ్ళకి అసౌకర్యం కలుగుతున్నా నిర్వాహకులకు భయపడి స్థానికులు ఫిర్యాదు చేయలేకపోతున్నారు. పశు మాంసం వ్యాపారం రాకెట్‌లా విస్తరిస్తున్నా నియంత్రించలేని స్థితిలో అధికారులు ఉన్నారు.

### కనిపించని పరిశుభ్రత

జీవాలు వధించే ప్రాంతం పరిశుభ్రంగా ఉండాలి. పైగా నిబంధనల ప్రకారం




బహిరంగ ప్రదేశాల్లో మాంసం విక్రయాలను చేయకూడదు. మాంసం దుకాణాల ప్రాంగణంలో బ్లీచింగ్ పౌడర్ చల్లడంతోపాటు లోపలి ప్రాంతాన్ని ఫినాయిల్తో క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి. దీంతోపాటు మాంసాన్ని కొట్టేవారు గోర్లను పెంచుకోకూడదు. వారికి ఎలాంటి చర్మవ్యాధులు ఉండకూడదు. దీంతోపాటు మాంసం కొసేందుకు ఉపయోగించే కత్తులు చాకులతోపాటు పాత్రలు రోజు వేడినీటితో శుభ్రం చేయాలి. ఇది ఎక్కడా జరగడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

## వివాహ వేడుకలకు హాజరైన వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప.



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉప్పార్లపల్లి గ్రామానికి చెందిన కురుబ దొడ్డయ్య కూతురు వివాహ కార్యక్రమం స్థానిక పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి స్థానిక నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయ కర్త ఈరలక్కప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహమూర్తి హాజరై, వధు వరులను వారు ఆశీర్వధించారు. తమ ఆహ్వానం మన్నించి శుభ కార్యక్రమానికి వచ్చిన వైస్సార్సీపీ నాయకులకు కురుబ దొడ్డయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహ మూర్తి, నాయకులు రంగనాథ్, కురుబ శేషు, హెచ్ కె అంజలి, కేకాతి శివరాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పట్టణంలో జామియా మసీద్ ప్రారంభోత్సవం.
### - హాజరైన వైస్సార్సీపీ నాయకులు.



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని అరేపేటలో నూతనంగా నిర్మించిన జామియా మసీద్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ముస్లిం సోదరులు ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్సార్సీపీ నియోజకవర్గం సమన్వయ కర్త ఈరలక్కప్ప, మాజీ మంత్రి హెచ్ బి నర్సెగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.తమ ఆహ్వానం మన్నించి మసీద్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన వైస్సార్సీపీ నాయకులకు ముస్లిం మత పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్యసాయి జిల్లాఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు జమ్మానపల్లి మూర్తి, ముస్లిం మత పెద్దలు రాంతుళ్ళ, దూబేషాబ్,అ క్రమ్, అక్రమ్ కురబ శేషు, జబిఉల్లా,అరుణ్ బాషా, బాబా అంజలి నరసింహ, రంగనాథ్,శివరాజ్, ఏంజెరప్ప, నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ అభ్యర్థిని అభినందించిన వడ్డెర సంఘం నాయకులు.

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : గతం నుండి తెలుగుదేశం పార్టీలో పని చేసే నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటూ జోనల్ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర నాని కి గుంటూరు మేయర్ అభ్యర్థిగా ప్రకటించడంపై శ్రీ సత్య సాయి తెలుగుదేశం నాయకులు సిమెంట్ పోలన్న జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు జరిపిటి కృష్ణమూర్తి అభినందించారు. రవీంద్రను మేయర్ అభ్యర్థిగా ప్రకటించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును, యువ నేత నారా లోకేష్ కు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరులోని తన నివాసం లో ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం బీసీలకు సముచిత స్థానం అందించడంలో మాటను నిలుపుకుంటుందని ఇప్పటికే ఎంతోమంది బీసీలకు అత్యున్నత పదవులు కల్పించిందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల లోనే అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారని సంక్షేమ పథకాలు అమలులో ముందడుగులు వేస్తున్నారని తెలిపారు.

## తన ఆవులను తానే వెతుక్కున్న రైతు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: ఇటీవల తలమర్ల సమీపంలో దుండగులుకు ఎత్తుకు వెళ్లిన ఆవులను ఆ రైతే చాకచక్యంగా వ్యవహరించి ఆవులను గుర్తించారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు, నాలుగో తేదీన పనింద్ర అనే రైతు పాడి ఆవులను వ్యవసాయ పొలంలో కట్టివేసిన వాటిని బొలెరో వాహనంలో ఎత్తుకు వెళ్ళిన దారి వెంబడి గ్రామాల్లో ఉన్న సిసి కెమెరాల పుటేజి లను పరిశీలించి దాని ఆధారంగా తరలించిన వాహనాన్ని తొలుత గుర్తించి, అతని ద్వారా ఆవులను చిత్తూరు జిల్లాలోని పుంగనూరులో అమ్మినట్లు గుర్తించి రైతు ఫణీంద్ర అక్కడికి వెళ్లి జరిగిన విషయం ఆవులు కొనుగోలు చేసిన రైతుకు వివరించి వెనక్కి తీసుకువచ్చారు.పోలీసులు చేయలేని పని రైతు తన ఆవుల వెతుక్కోవడంలో చూపిన చొరవ ఎంతో మందికి ఆదర్శంగా ఉంది.కొత్తచెరువు పోలీస్ స్టేషన్ లో ఐదవ తేదీన కేసు నమోదు చేసిన వారు కేసు నమోదు చేయలేదు.ఆ కేసులో ఎలాంటి పురోగతి పోలీసులు చూపించక పోవడంతో తనే స్వయంగా పరిశోధించి దొంగలను గుర్తించడంలో రైతు చూపిన చొరవ ఎంతో అభినందనీయమని పలువురు రైతుని ప్రశంసించారు. ఆవులను దొంగలించిన దుండగులను గుర్తించి శిక్షించాలని ఆ రైతు ప్రజలు కోరారు.

## నేడు నేషనల్ డివార్మింగ్ డే ప్రోగ్రాం విజయవంతం చేయండి

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని అన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోనూ అన్ని అంగన్వాడి కేంద్రాల్లో 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండల్ 400 ఎం జి మాత్రలను నేడు సోమవారం నల్లమాడ మండలం లో 64 స్కూల్లోనూ, 83 అంగన్వాడి సెంటర్లో నందు విద్యను అభ్య సిస్తున్న విద్యార్థులు 19 సంవత్సరాల పిల్లలందరికీ బడి బయట ఉన్నటువంటి 19 సంవత్సరాల లోపల పిల్లలందరికీ కూడా నేడు మధ్యా హ్నం భోజనం తర్వాత నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ టాబ్లెట్ 400 ఎంజి రెడ్డిపల్లి వైద్య సిబ్బంది పర్యటించి వేయనున్నట్లు మెడికల్ ఆఫీసర్ రెడ్డి పల్లి పి హెచ్ సి వైద్యా ధికారిని సి హెచ్ ఓ రామాంజనేయులు తెలిపారు.ఒకవేళ ఎవరైనా ఆల్బెంజోల్ టాబ్లెట్లు వేయించుకోకపోతే మళ్లీ 17వ తేదీన వారికి ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ఇస్తారని తెలియ జేశారు. ఈ అవకాశాన్ని ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపల పిల్లలు దాదాపు 7468మంది పిల్లలకు వేయడం జరుగుతుందన్నారు. పాఠశాల లోని సిబ్బంది కూడా నులిపురుగుల నివారణ మాత్రలు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఉపాధ్యక్షుడిగా డి.రామమోహన్



నల్లమాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల నూతన 1 టు 6 పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గ సమావేశం విజయవాడలో నిర్వహించి ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా ప్రస్తుతం సత్యసాయి జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా ఉన్న కదిరి మండలానికి చెందిన.డి రామమోహన్ ను రాష్ట్ర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నుకోవడం జరిగిందని ఉమ్మడి జిల్లా పంచాయతీ కార్య దర్శుల సంఘం నాయకులు పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నే ప్రస్తుత రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా ఎంపిక చేసిన రామ మోహన్ మాట్లాడుతూ తనకి ఈ పదవికి ఎంపిక చేసిన రాష్ట్ర నాయకు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ సమూల మార్పుల కోసం వేసిన కమిటీ కి నూతనంగా ఏర్పడిన రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘముకు సమస్యలను తెలియజేసి పంచా యతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర కమిషనర్ డైరెక్టర్ కుమ సమస్యలను తెలియజేయడమే కాక వాటిని సాధించు కోవడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నికైన రామమోహన్ కు పలువురు ఉద్యోగ సంఘ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

## నేడు రైతులలకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : గతంలో విద్యుత్తు నియంత్రికుల కొరకు దరఖాస్తు చేసుకున్న రైతులకు సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ట్రాన్స్ఫార్మర్లు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే పి ఎ ముద్దు పార్టీ లక్ష్మీనారాయణ తెలిపారు. కొత్తచెరువులోని విద్యుత్ శాఖ కార్యాలయంలో రైతులకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి మండలాల పరిధిలోని రైతులు విద్యుత్ నియంత్రికుల కొరకు ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్నారని వాటిని కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని సత్వరమే అందజేయడంతో రైతులకు ఊరట కలుగుతుందని తెలిపారు. కావున దరఖాస్తు చేసుకున్న రైతులు సోమవారం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను తీసుకోవాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మొబైల్ షాప్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్
### కాలిపోయిన పరికరాలు.. రూ.లక్షల్లో ఆస్తి నష్టం



కదిరి, మేజర్ న్యూస్: పట్టణం లోని వలిసాబ్ రోడ్డు గెలాక్సీ మొబైల్ షాప్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా షాపు మొత్తం తగలబ డిపోయింది. షాపు లోని సెల్ ఫోన్ కి సంబంధించిన పరి కరాలు పూర్తిగా కాలిపోయినట్లు షాప్ యజమాని నూరు మహమ్మద్ తెలిపారు. విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ వెంటనే షాప్ వద్దకు అధికారులను పంపి నష్టాన్ని అంచనా వేసి బాధితుడిని ఆదు కునేలా చూడాలని ఆదేశించారు. బాధితుడికి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మొబైల్ షాప్ నందు మొబైల్ పనికరాలు కాలిపోతున్న విష యాన్ని గమనించిన స్థానికులు వెంటనే ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేయగా.. సకాలంలో సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు ఆర్పి వేశారు. షాప్ మొత్తం కాలిపోయిందని దాదాపు లక్షల్లో నష్టం జరిగినట్లు బాధితుడు కన్నీటి పర్యంతమయ్యార.

## తెదేపా నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



తనకల్లు, మేజర్ న్యూస్ : ఇటివల రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయాలైన మండల కేంద్రం లోని ఇందిరా నగర్ కు చెందిన తెదేపా నాయకుడు, మేజర్ పంచాయతీ వార్డు మెంబర్ తీరుపల్లి దామోదర్ ను ఆదివారం కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పరామర్శించారు. అనంతరం చికిత్స విషయం కుటుంబ యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎంఎల్ఏ వెంట తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం ఆధ్వర్యంలో...
## ఘనంగా మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్‌కు ఘన సన్మానం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో శ్రీకంఠపురం వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వడ్డెర సంఘం యువత, నాయకులు ఆదివారం మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్ కు ఘనంగా పూలమాలతో దుశ్శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ దుర్గ మంజుల, నవీన్, ప్రెసిడెంట్ రంగప్ప, ప్రసాద్, సునీల్ కుమార్, వెంకటేష్ మాట్లాడుతూ బీసీ కులాల వారికి రాజకీయంగా ఇంతటి అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అలాగే స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ ,కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాము అని ఇలాగే బీసీ లు ఇంకా ఉన్నత స్థాయిలో ఉండాలని కొనియాడారు. కౌన్సిలర్ దుర్గా మంజుల మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్తగా నుండి నాయకునిగా పట్టణ అధ్యక్షుడు, నుండి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన డి రమేష్ కుమార్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంచప్ప, దుర్గ నాని, గంగాధర్, శివ, గోవింద ప్రభు, నారాయణస్వామి, జయచంద్ర, శ్రీనివాస్, అక్కులప్ప, నాగేంద్ర, శివ, గంగరాజు, సంగం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలీస్, పోస్టల్ , కసాపురం దేవస్థానం, యూఎఫ్ఎస్డీ జట్ల విజయం

-జగన్ అద్భుత ప్రదర్శన 13 బంతుల్లో అర్ధ సెంచరీ 7 సిక్సర్లు, 2 ఫోర్లు
-రఘు, బాబు, పవన్, ప్రవీణ్, శివ అర్ధ సెంచరీలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్లో ఆదివారం ఉదయం జరిగిన మ్యాచ్ లో అనంతపురం పోలీసు 89 పరుగులతో భారీ విజయం సాధించింది. అనంతపురం పోలీసు, జేఎన్టీయూ మ్యాచ్లో తొలుత టాస్ గెలిచిన అనంతపురం పోలీసు ఎలెవన్ బ్యాటింగ్ ఎంచుకుంది నిర్ణిత 20 ఓవర్లలో 243/3 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది పోలీసు జట్టులో జగన్ మెరుపు ఇన్నింగ్స్ తో కేవలం 13 బంతుల్లో 50 పరుగులు పూర్తి చేశాడు గ్రౌండ్ నలుమూలల సిక్సర్లు బౌండరీలతో విరుచుకుపడ్డాడు బాబు (59) రఘు (53) పరుగులు సాధించారు జేఎన్టీయూ బౌలర్ రాజు ఒక్క వికెట్ తీసుకున్నారు. జేఎన్టీయూ జట్టు 244 పరుగుల భారీ లక్ష్యాన్ని చేదించడంలో వెనుకబడింది 19 ఓవర్లలో 155 పరుగులకు ఆలౌట్ అయింది అనంతపురం పోలీస్ జట్టు 89 పరుగులతో విజయం సాధించింది జేఎన్టీయూ బ్యాటరీలు సిద్ధూ (37) గోపాల్ (27) ప్రదీప్ రాజు (22) పరుగులు సాధించారు అనంతపురం పోలీస్ బౌలర్లు వర్ధన్ 2, విష్ణు 2, మోహన్, కేశవ్, గిరి, సురేంద్ర ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు

### పోస్టల్ డిపార్ట్మెంట్ వర్సెస్ రాయదుర్గం ఆర్టీసీ

పోస్టల్ డిపార్ట్మెంట్ రాయదుర్గం ఆర్టీసీ జట్లు తలబడ్డాయి టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పోస్టల్ డిపార్ట్మెంట్ జట్టు నిర్మిత 20 ఓవర్లలో 238 పరుగులు సాధించింది జట్టులో పవన్ కుమార్ (50) ప్రవీణ్ (62) నాగభూషణ్ (34) పరుగులు సాధించారు రాయదుర్గం బౌలర్లు బాలాజీ 3, లక్ష్మణ్ 1 వికెట్ తీశారు రాయదుర్గం ఆర్టీసీ జట్టు 239 పరుగుల చేదించడంలో విఫలమైంది కేవలం 88 పరుగులకే ఆల్ అవుట్ అయింది జట్టులో లక్ష్మీకాంత్ 18 భగత్ 11 పరుగులు చేయగా మిగతా బ్యాటర్లు ఎవరు చెప్పుకోదగ్గ పరుగులు సాధించలేదు పోస్టల్ డిపార్ట్మెంట్ బౌలర్లు సురేంద్ర 2, శివ 2, మహేష్, ప్రవీణ్ చంద్రబాబు ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు దీంతో పోస్టల్ డిపార్ట్మెంట్ జట్టు 150 పరుగులతో విజయం సాధించింది



### జ్యుడీషరీ డిపార్ట్మెంట్ వర్సెస్ రైల్వేస్ యు.ఎఫ్.ఎస్.డి

జ్యుడిషరీ డిపార్ట్మెంట్ రైల్వేస్ యు.ఎఫ్.ఎస్.డి జట్ల మధ్య పోరు ఆసక్తిగా జరిగింది. చివరి వరకు ఉత్కంఠ భరితంగా జరిగిన మ్యాచ్లో రైల్వే యు.ఎఫ్.ఎస్.డి జట్టు ఒక్క వికెట్ తో విజయం సాధించింది కవిత బ్యాటింగ్ చేసిన జుడిషరీ డిపార్ట్మెంట్ జట్టు 20 ఓవర్లలో 165 పరుగులు సాధించింది జట్టులో నరేష్ (48) శ్రీకాంత్ (44) సందీప్ (28) పరుగులు సాధించారు రైల్వేస్ యు.ఎఫ్.ఎస్.డి బౌలర్లు కార్తీక్ 3 వికెట్లు ఎల్లప్ప, మునిస్వామి చేరో ఒక్క వికెట్ తీసుకున్నారు. 166 పరుగుల విజయలక్ష్యాన్ని రైల్వేస్ యు ఎఫ్ ఎస్ డి జట్టు 19.5 ఓవర్లలో పూర్తిచేసి ఒక్క వికెట్ తో విజయం సాధించింది రైల్వేస్ యు ఎఫ్ ఎస్ డి బ్యాటర్లు గణేష్ (54) ఎల్లప్ప (19) నాయుడు (10) నారా యణ (10) మునిస్వామి (10) పరుగులు సాధించారు జ్యుడీషరీ డిపార్ట్మెంట్ బౌలర్లు శ్రీకాంత్ 3, నరేష్ 2, కాజా మోహన్ ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు.

### కసాపురం దేవస్థానం వర్సెస్ పంచాయతీ రాజ్

కసాపురం దేవస్థానం బ్యాటర్ శివ అద్భుతమైన ప్రదర్శన కనభరిచి తన జట్టుకు విజయాన్ని అందించాడు 34 బంతుల్లో 3 సిక్సర్లు, 9 బౌండరీలతో 75 పరుగులతో నాటౌట్ గా నిలిచాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పంచాయతీరాజ్ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 149 పరుగులు తీశారు జట్టులో కెప్టెన్ శంకర్ (25) దినేష్ (25) సాయి (36) పరుగులు తీశారు కసాపురం దేవస్థానం బౌలర్లు వినయ్ 2, హరి 2, వెంకటేశ్వర్లు, శివ ఒక్కొక్క వికెట్ తీశారు. 150 పరుగుల లక్ష్యాన్ని 14.5 ఓవర్లలో చేదించి 7 వికెట్లతో కసాపురం దేవస్థానం ఘనవిజయం సాధించింది శివ 75 హరి 28 సాయి 22 పరుగులు తీశారు పంచాయతీరాజ్ బౌలర్లు అంజి 2 వికెట్లు తీశాడు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కీచక పర్వంపై తీవ్ర దుమారం




-మండిపడుతున్న రోగులు వారి బంధువులు
-కళ్ళు మూసుకొని వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కీచక పర్వం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం నేటి దినపత్రిక సూర్య కథనంలో ప్రచురితమైన కథనం తీవ్ర దుమారాన్ని లేపింది. ఈ అంశంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్నతాధికారిణిగా వ్యవహరిస్తున్న ఓ అధికారిని మొత్తం వ్యవహారాన్ని చెక్కబెట్టేందుకు కనీసం విషయం బయటకి రాకుండా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఆ కీచక ఉద్యోగిని గుట్టుచప్పుడు కాకుండా సూపర్ స్పెషాలిటీ కి వేసి చేతులు దులుపుకున్నారని విమర్శిస్తున్నారు. దీంతో ఆదివారం ప్రచురితమైన కథనంతో రోగులు వారి బంధువులు ఆసుపత్రి వ్యవహారంపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. వైద్యం కోసం వస్తే ఇలాంటి దౌర్భాగ్యమైన వ్యక్తులు చేష్టలతో తమ ప్రాణాలకు మానాలకు ఎలా రక్షణ ఉంటుందని విమర్శిస్తున్నారు.

**చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న రోజువారి తంతుతో తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఎటు చూసినా నిర్లక్ష్యానికి నిదర్శనంగా వ్యవహరిస్తున్న సిబ్బంది ఒకవైపు మరోవైపు ఇలాంటి కీచక సిబ్బందిని పెంచి పోషిస్తున్న అధికార యంత్రాంగం మరోవైపు ఉండడంతో ఈ వ్యవహారం అత్యంత దౌర్భాగ్యంగా మారింది. కనీసం తప్పిదాలు జరుగుతున్న వాటిని డబ్బుల మాయలో మామూళ్ల మత్తులో తూగుతున్న అధికారులు సంబంధిత సిబ్బందికి వత్తాసు పలుకుతూ ఇస్తాను సారంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. దీంతో ఉద్యోగుల కీచక పర్వం రోజురోజు పెరిగిపోతోంది తప్ప తగ్గడం లేదని విమర్శిస్తున్నారు.

# కిలోమీటర్ నడిస్తేనే ఆ కాలనీ ప్రజలకు రేషన్ సరుకులు ?

- ఎండియూ మొబైల్ వెహికల్స్ ఉన్న తప్పని తిప్పలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆ కాలనీ ప్రజలు రేషన్ సరుకులు తెచ్చుకోవాలంటే కిలోమీటర్ నడుచుకుంటూ ప్రభుత్వ రేషన్ షాప్ కు వెళ్లి బియ్యం, తీసుకొని.... తిరిగి నెత్తి మీద బియ్యం సంచి పెట్టుకుని మోసుకుంటూ.. మోయలేక అవస్థలు పడుతూ మరలా కిలోమీటర్ నడుచుకుంటూ .. ఇంటికి వెళ్లాల్సిందే. ఈ అవస్థలు పడుతున్న ప్రజలు ఎక్కడో మారుమూల కాదు. నగరానికి దగ్గర్లో ఉన్న అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ సదాశివన్ కాలనీ ప్రజలు. ఈ కాలనీలో దాదాపు 200 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఈ కాలనీ ప్రజలు అక్కంపల్లిలోని ఉన్న రేషన్ షాప్ నెం.17 కు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకుంటున్నారు. ఈ కాలనీ నుంచి రేషన్ షాపుకు దాదాపు కిలోమీటర్ దూరం ఉంది. కాలనీలో ద్విచక్ర వాహనాలు ఉన్న ప్రజలు తమ వాహనాల్లో వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకుంటున్నారు. వాహనాలు లేని కొందరు మహిళలు, వృద్ధులు కిలోమీటర్ నడుచుకుంటూనే.. ఆగచాట్లు పడుతూనే... రేషన్ సరుకులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఏం డి యు ఆపరేటర్ల ద్వారా కాలనీలోకి వచ్చి ప్రజలకు రేషన్ సరుకులు అందజేసేవారు. ప్రస్తుతం కూడా మొబైల్ వాహనాలు ఉన్న కాలనీలోకి మొబైల్ వెహికల్స్ రావడం లేదు. రేషన్ సరుకుల కోసం నడుచుకుంటూ వెళ్లి తెచ్చుకోవాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామని, సంబంధిత అధికారులు మా అవస్థలను గుర్తించి కాలనీలోకి ఏం డి యు వాహనాన్ని పంపించి రేషన్ సరుకులు అందించాలని సదాశివన్ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# బోయల చిరకాల వాంఛ తీరడానికి ఐక్యంగా కృషి చేయాలి

-కనుమ ప్రభాకర్
-ఎమ్మెల్యే కాలువ ఇంట ఆత్మీయ సమావేశం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** బోయ వాల్మీకుల చిరకాల వాంఛ నెర వేర్చుకొనడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని ఆదివారం రాయదుర్గం శాసన సభ్యులు కాలువ శ్రీనివాసులు ఇంట ప్రత్యేక బోయల ఆత్మీయ సమావేశం నిర్వహించినట్లు సత్యసాయి జిల్లా బోయ వాల్మీకి సంఘం అధ్యక్షులు కనుమ ప్రభాకర్ తెలిపారు. దశాబ్దాలుగా సామా జిక రాజకీయ ఆర్థిక రంగాలలో వెనుకబడి దుర్భర జీవనం సాగిస్తున్న బోయ వాల్మీ కుల రాజ్యాంగం కల్పించిన భద్రత, హక్కుల సాధన కోసం పోరాటలు చేయడం జరిగిందని, ఏ రాష్ట్రం లో లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో బోయ వాల్మీకులను మైదాన, గిరిజన ప్రాంతాలు వారుగా వర్గీకరించడం తమ జాతిపై మరింత భారం పడిందన్నారు. బోయ వాల్మీకులను ఎస్టీ తెగల జాబితాలో చేర్చాలంటూ దశా బ్దాలుగా పోరాటలు చేయడం జరుగుతుం దని, అందులో భాగం గా కేంద్రంలోని ఎన్డీఏ కూటమి పక్షాలకు, రాష్ట్రంలోని కూటమి పక్షాలకు తమ దుర్భర జీవితాలను గురించి తెలియజేయడం జరిగిందన్నారు. బోయ జాతి బిడ్డగా జాతి రుణం తీర్చుకోవడానికి లభించిన అవకాశం గా దీనిని వినియో గించుకొని బోయ వాల్మీకుల సమస్యల పరిష్కారానికి, వారి న్యాయ చట్టబద్ధమైన హక్కుల పరిరక్షణకు పాటుపడతానని హామీ ఇవ్వడం జరిగినట్లు ఆయన తెలిపారు. వాల్మీకి బోయలు ఎదుర్కొం టున్న సమస్యలు, బోయలను ఎస్టీ తెగల జాబితాలో చేర్చాలంటూ చేర్చాలంటూ గతంలో కేంద్ర గిరిజన తెగల కమిషనర్ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని వీటిపై తగు స్పందన తెలియజేయాలంటూ ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి కి కేంద్ర గిరిజన తెగల కమిషన్ నుండి ఉత్తర్వులు అందాయని ప్రస్తుతరణంలో వాటిని వినియోగించుకొనేలా చంద్రబాబు దృష్టికి తీసుకొని వెళ్లాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ విబిఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జక్కుల శ్రీనివాసరావు, గుజ్జల గౌరీశ్వర్ నాయుడు, బోయ ఉపేంద్ర, పూర్ణా ప్రకాష్ నాయుడు, చంద్రశేఖర్, నక్క మహేష్, కనుమ ప్రభాకర్, పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన చెస్ టోర్నమెంట్

**- యువర్స్ ఫౌండేషన్**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని కొత్తపేట, రామ్ నగర్ లో గల శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏడవ స్టేట్ లెవెల్ ఓపెన్ చెస్ టోర్నమెంటులు ప్రారంభం కావడం జరిగిందని యువర్స్ అధ్యక్షులు షీలా నాగేంద్ర కార్యదర్శి జయరాం కోశాధికారి వెంకటాద్రి మోహన్, పీఆర్వో రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చెస్ పోటీలు రెండు రోజులు పాటు (ఈ నెల 7, 8వ తేదీలు) నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వివిధ జిల్లాల నుండి ఈ పోటీలకు రావడం జరిగిందని మొత్తం 270 మంది చెస్ క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. మొత్తం 60 వేల రూపాయల ప్రైజ్ నగదు బహుమతులు ఉంటాయని తెలిపారు. విజేతలకు నగదు బహుమతులతో పాటు ట్రోపులు, మెడల్స్, షీల్డ్ పంపిణీ చేయడం జరిగిందన్నారు వచ్చిన క్రీడాకారులందరికి కూడా రెండు రోజులపాటు వసతి, భోజనం కూడా కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైల్వే ఆర్పిఎఫ్ సిఐ బోయ కుమార్, ఏపీ స్టేట్ చెస్ అసోసియేషన్ కార్యదర్శి సుమన్, టోర్నమెంట్ హానేబుల్ ప్రెసిడెంట్ డాక్టర్ బి వి సుబ్బారావు, యువర్స్ ఫౌండేషన్ చేతుల మీదుగా బహుమతులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం చెస్ పోటీల వల్ల కలుగు ఉపయోగాలను కూడా క్రీడాకారులకు వివరించడం జరిగిందని వారు తెలిపారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు, హైయ్ బ్రో చెస్ అకాడమీ అనంతపురం ఆర్గనైజింగ్ కార్యదర్శి జాకీర్ హుస్సేన్ నేతృత్వంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రథమ బహుమతి ధర్మవరానికి చెందిన కె దుర్గాప్రసాద్, ద్వితీయ బహుమతి టి అఫ్రిద్ ఖాన్, తృతీయ బహుమతి కె భరత్ భూషణ్ విజయదులుగా ప్రకటించి, ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. చెస్ పోటీలు ఆడటంలో క్రీడాకారులు హెూరాహెూరీగా తమ సత్తాను చాటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుంకు సుకుమార్, కోశాధికారి వంకదారి మోహన్, గర్రె రమేష్ బాబు, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ చాంద్ బాషా, వ్యవస్థాపక అధ్యక్షులు పోలా ప్రభాకర్, వై కే. శ్రీనివాసులు, కోటేశ్వరరావు, సుంకు బండ్లపల్లి రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన పార్టీ కార్యకర్తకు 20వేలు ఆర్థిక సహాయం



**పామిడి. మేజర్ న్యూస్** పట్టణంలోని వైసీపీ కార్యకర్త బోయ శ్రీనివాసులు కుమారుడు వెంకటేష్ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి గాయపడిన విషయం తెలుసుకొని. ఆపార్టీకి చెందిన గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అల్లుడు, వైయస్సార్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి భర్త మంజూరకర్ రెడ్డి గాయపడిన పార్టీ కార్యకర్త బోయ వెంకటేశులు పరామర్శించి, ఆపార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి చేతులమీదుగా 20వేల రూపాయలు సహాయార్థముగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంజూనాథరెడ్డి, చెన్నకేశవరెడ్డి,ఆపార్టీ నూతన పట్టణ కన్వీనరు, ఈశ్వరరెడ్డి, మాజీకౌన్సిలరు సుధాకర్, జిల్లాకార్యవర్గసభ్యుడు సూరి, పార్వతీశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి,భాస్కరరెడ్డి, మీసాల రామచం ద్రయ్య, నాగేష్ యాదవ్, రంగం వెంకటేష్, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ ఎస్ ఏ రవూఫ్11వ వర్ధంతి



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ల గ్రామం వద్ద దివంగత కామ్రేడ్ ఎస్ ఏ రవూ ఫ్ 11వ వర్ధంతి వేడుకలను పలువురు ఘనంగా నిర్వహిం చారు. కామ్రేడ్ రవూ ఫ్ విగ్రహానికి, స్థూపం కు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. మాట్లాడుతూ కామ్రేడ్ పీడిత తాడిత వర్గాల అభ్యున్నతికి ఎనలేని పోరాటాలు చేశారని కొనియాడారు. వారి పోరాటం కారణంగానే ఆ రోజుల్లో ప్రభుత్వం తరఫున పేద ప్రజల కోసం పన్ను రద్దు చేసిన ఘనత వారికే దక్కిందని పేర్కొ న్నారు. ఆయన జీవితంలో 13 సంవత్సరాలు ప్రజల కోసం జైల్లో గడపాలని వివరించారు. ఆయన చేసిన పోరాటాలు ఫలితంగా ఎంతో మంది పేదలకు కూడు గూడు కున్నారని వివరించారు.పలు వురు వక్తలు పాల్గొ న్నారు.




# మంత్రి రాంప్రసాద్ రెడ్డికి వినతి

**కదిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర మంత్రి మండ్లి పల్లి రాంప్రసాద్ రెడ్డి వినతి పత్రం అందించేందుకు వాల్మీకి ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి, రాష్ట్ర వాల్మీకి మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జల్లేని అంజనాదేవి , రాయలసీమ జిల్లా ల మహిళా విభాగం కార్యదర్శి ప్రమీల , శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు మల్లెం అశోక్ , రాష్ట్ర అధికార ప్రతినిధి మేకల శివప్రసాద్ , రాష్ట్ర జాయింట్ కార్యదర్శి దోనకొండ ఆనంద్, వాల్మీకి కుటుంబ సభ్యులు కలసి కదిరి నుంచి రాయచోటి కి తరలి వెళ్లారు. మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగిందని బంగారు కృష్ణమూర్తి పేర్కొన్నారు.

# ఎంఎండిఎ రాష్ట్ర అధ్యక్షుడు ఇమామ్‌కు ఘన సన్మానం




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ (యంయండిఎ) ధర్మవరంలోని కార్యాలయంలో ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ ద్వారా ఉత్తమ సేవా అవార్డు అందుకున్న యంయండిఎ ఫౌండర్ మరియు రాష్ట్ర అధ్యక్షులు యంయండి ఇమామ్‌కి సత్య సాయి జిల్లా యంయండిఏ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యంయండి ఇమామ్ మాట్లాడుతూ సమాజంలో పేద ప్రజలు పడుతున్న బాధలు నిస్సహాయక స్థితిలో ఉన్న వారికి మంచి చేయాలనే ఒక ఉద్దేశంతో యంయండిఎ సంస్థను స్థాపించడం జరిగిందని అదేవిధంగా తాను చేస్తున్న సేవలను గుర్తించిన పలు స్వచ్ఛంద సేవా సంస్థలు తనకు ఇప్పటికే ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు అదేవిధంగా త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా యంయండిఎ సంస్థ ద్వారా పెద్ద కార్యక్రమం చేస్తున్నట్టు పేర్కొన్నారు జిల్లా సభ్యులతో తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు యంయండి ఇమామ్, అనంతపురం జిల్లా యంయండిఎ సలహాదారులు హాజీ బషీర్ అహ్మద్, శ్రీ సత్యసాయి జిల్లా యంయండిఎ అధ్యక్షులు రోషన్ జమీర్, యంయండిఎ డివిజన్ ప్రెసిడెంట్ దాదా పీర్, యంయండిఎ టౌన్ ప్రెసిడెంట్ ఫారూఖ్ ముల్లా, సభ్యులు జిక్రియ, మస్తాన్, కలీం, షామీర్, నిజాం, షబ్బీర్, జాఫర్, సమీర్, ముంతు, హనీఫ్, హాజీపీర తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సంస్కృతి

# సాంప్రదాయాలను అలవాటు చేసుకోవాలి

**- ప్రధాన అర్చకులు దేవరకొండ గణేష్ శాస్త్రి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకుని గౌరవించినప్పుడే అందరికీ శుభదాయకంగా ఉంటుందని ప్రధాన అర్చకులు దేవరకొండ గణేష్ శాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని చెరువు కట్ట మొదటి గుడి అయినా శ్రీ చక్ర సమేత కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు శ్రీ చక్ర సమేత కాశీ విశ్వనాథ స్వామి అన్నపూర్ణేశ్వరీ దేవి కళ్యాణ మహెూత్సవ వేడుకలు ఆలయ నిర్వాహకులు హట్టి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు గణేష్ శర్మతో పాటు శిష్య బృందం యశ్వంత్ శర్మ, హితేష్ శర్మ, వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ సాంప్రదాయ పద్ధతిలో కళ్యాణ మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హట్టి కుటుంబ సభ్యులతో ఈ కళ్యాణోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కళ్యాణ వేడుకలను తిలకించడానికి వందలాదిమంది భక్తాదులు, పట్టణ ప్రజలు పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి దాదాపుగా 500మందికి పైగా భక్తాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుల హట్టి కుటుంబ సభ్యులు, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మా ఉద్యోగాలు మాకు ఇవ్వండి..ఎస్పీఓల విన్నపం



**అనంతపురం, మేజర్ న్యూస్** మా ఉద్యోగాలు మాకు ఇవ్వండి మహాప్రభో అని స్పెషల్ పోలీస్ ఆఫీసర్ యూనియన్ అధ్యక్షులు ధర్మచంద్ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక అలేఖ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో పెద్ద సంఖ్యలో ఎస్ పి ఓ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ధర్మచంద్ మాట్లాడుతూ.. కూటమి పెద్దలు తమ జీవితాల గురించి ఆలోచన చేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అనంతపురం కోఆర్డినేటర్ చంద్రమౌళి, పలువురు ఎస్పీఓ లు పాల్గొన్నారు.

### విశిష్ట సంఖ్య నమోదు చేయించుకుంటేనే...

# వ్యవసాయ రాయితీలు, పథకాలకు అర్హత

### మండల వ్యాప్తంగా ప్రతి రైతు 14అంకెల విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా సొంత పొలం ఉన్న ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం 14అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడి) ఆధార్ కార్డు తరహాలో అందిస్తుందని, రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రం వద్ద సిబ్బందిని సంప్రదించి నమోదు చేయించుకోవాలని విడపనకల్ మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య తెలిపారు. ఆదివారం వ్యవసాయ అధికారి ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య అందించనుందని సూచించారు. సొంత భూమి కలిగిన రైతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలు, విత్తన రాయితీలు పొందాలంటే రైతు 14అంకెల విశిష్ట సంఖ్య తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, విత్తన, ఎరువుల రాయితీలు, పంటల బీమా, కనీస ప్రభుత్వ మద్దతు ధర, పంటల రుణాలు వివిధ రకాల వ్యవసాయ ప్రయోజనాలు సహకారం కావాలంటే భవిష్యత్తులో సొంత పొలం ఉన్న ప్రతి రైతుకు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య అవసరమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని గుర్తు చేశారు. రైతు విశిష్ట సంఖ్య నమోదుకు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ లేదా 1బి, ఆధార్ జిరాక్స్, ఆధార్ నెంబర్ కు లింక్ అయిన మొబైల్‌ను రైతు సేవా కేంద్రానికి తీసుకెళ్లి సిబ్బంది నుంచి ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందే అవకాశం ఉందని రైతులకు మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య తెలిపారు.



## చెరువురోడ్డుకు మరమ్మతులు ప్రారంభం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పి మండ్లిచెరువు రహదారికి మరమ్మత్తు పనులు ఆదివారం ప్రారంభించినట్లు మండ్లి చెరువు కమిటీ చైర్మన్ రామ్మూర్తినాయుడు, వైస్ చైర్మన్ కురుబ లోకేష్లు ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని షామీల వద్దనుండి చెరువులోకి వెళ్లే రహదారి చాలా సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోక చెట్లన్ని అడ్డంగా వచ్చి ఇబ్బందికరంగా మారడంతో కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేందర్ బాబు ఆదేశాల మేరకు చెరువు కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో మరమ్మత్తులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్లు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇళ్ల స్థలాలు, పక్కా గృహాల కోసం సిపిఐ పోరాటం

### జిల్లా కార్యదర్శి సీ. జాఫర్




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అర్హులైన పేదలందరికీ ఇళ్లస్థలాలు, పక్కా గృహాల నిర్మాణం కోసం సిపిఐ పోరాడుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సి . జాఫర్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని 40 వ డివిజన్ పరిధిలో, ఆజాద్ నగర్, సత్యదేవ నగర్, వడ్డెర కాలనీ,ఆరవ రోడ్డు తదితర ప్రాంతాల్లో బాడుగ ఇళ్లలో నివాసముంటున్న, ఇల్లు లేని నిరుపేదలకు రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ అనంతపురం నగర సమితి ఆధ్వర్యంలో చేపట్టిన అర్జీలు స్వీకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి అశేష స్పందన లభించింది. సిపిఐ జిల్లా సమితి సభ్యులు జంగటి శెట్టి రామాంజనేయులు అధ్యక్షతన ఈ 40 వ డివిజన్లో ఇల్లే నిరుపేదల నుండి 300 మందికి పైగా అర్జీలు అందజేశారు. ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సి .జాఫర్ హాజరై మాట్లాడుతూ నగరవ్యాప్తంగా 50 డివిజన్లో ఇల్లే నిరుపేదల నుంచి వేలాదిగా అర్జీలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తయిన వెంటనే వేలాదిమంది విలువ నిరుపేదలతో కలెక్టర్ ఆఫీసుకి చేరుకొని కలెక్టర్ కి అందజేస్తామని తెలిపారు. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇచ్చేంతవరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి అలిపిర, నగర్ కార్యవర్గ సభ్యులు సుందర్ రాజు, సిపిఐ ఆజాద్ నగర్ కార్యదర్శి ఈశ్వరయ్య చారి, మహిళా సమైక్య నాయకులు గోనుగుంట్ల లక్ష్మీదేవి ఇతర పార్టీ నాయకులు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆదర్శ పాఠశాలల ఏర్పాటు ముసుగులో వేలాది పాఠశాలలను

## అనాథ పాఠశాలలుగా మార్చటాన్ని వ్యతిరేకిస్తాం..!

### జి.హృదయ రాజు ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) అనంతపురం జిల్లా స్థాయి ఉద్యమ శిక్షణా తరగతులు స్థానిక ఉపాధ్యాయ భవన్ లో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి. హృదయ రాజు, ఐఫియా చీఫ్ ప్యాట్రన్ సుబ్బారెడ్డి ముఖ్య అతిథితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 117 రద్దుచేసి ప్రభుత్వ పాఠశాలలకు, పూర్వవైభవాన్ని తీసుకువస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం మోడల్ ప్రైమరీ (ఆదర్శ ప్రాథమిక పాఠశాల) ల ఏర్పాటు పేరుతో వేలాది ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను నిర్వీర్యపరచడం లేదా మూసి వేయడం ద్వారా మరొక్కసారి ప్రభుత్వ విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా అడుగులేస్తుందని...దీనిని ఏపీటీఎఫ్ గా మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. కొన్ని ఆదర్శ పాఠశాలలు కొన్ని అనాథ పాఠశాలలు అనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోకపోతే ప్రభుత్వ బడుల మూసివేతను అడ్డుకుంటాం అని తెలియజేశారు.అదేవిధంగా ఎన్నికలకు ముందు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన ఆర్థిక బకాయిల చెల్లింపు తో పాటు వివిధ విద్యారంగ సమస్యల ను పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి వివరించారు. కార్యక్రమంలో ఐఫియా చీఫ్ ప్యాట్రన్ సుబ్బారెడ్డి, పి టి ఎల్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి రఫీ,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస నాయక్, జిల్లా గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, రవీంద్ర, సత్యప్రసాద్, పోతులయ్య, ఆంజనేయులు నాయక్, అశోక్ నాయక్ తోపాటు, జిల్లా సబ్ కమిటీ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన

### అనంతపురం టూటౌన్ పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు.

### ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** గత నెలలో అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లోని ఓ ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన స్థానిక టూటౌన్ హెడ్ కానిస్టేబుల్ నారాయణ నాయక్ (%ు జ% 21 ) ఈరోజు పుట్టపర్తి మండలం పెడపల్లి గ్రామంలో ప్రభుత్వ లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. పుట్టపర్తి మండలం పెడబల్లి గ్రామానికి చెందిన ఇతను1990 లో జిల్లా పోలీస్ ఏ.ఆర్ విభాగంలో కానిస్టేబుల్ గా చేరాడు. ఆతర్వాత సివిల్ విభాగానికి కన్వర్షన్ అయ్యా వివిధ ప్రాంతాలలో విధులు నిర్వహించారు. పదోన్నతితో హెడ్ కానిస్టేబుల్ గా అనంతపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో గత ఐదేళ్లుగా విధులు నిర్వహిస్తున్నారు. గత నెల విధుల్లో ఉన్న నారాయణ నాయక్ అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని సోములదొడ్డి సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. గాయపడిన ఇతనిని అనంతపురం ఆతర్వాత మెరుగైన చికిత్స కోసం బెంగుళూరు, హైదరాబాద్ లకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం హైదరాబాద్ లోని ఓ హాస్పిటల్ లో చనిపోయాడు. మృతదేహాన్ని మృతుడి స్వగ్రామమైన పెడబల్లికి తరలించారు. ఈరోజు ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ క్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య శాంతాబ ాయి, కుమారుడు, కూతురు ఉన్నారు. స్వగ్రామంలో జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో అనంతపురం టూ టౌన్ సిఐ శ్రీకాంత్ ,పుట్టపర్తి రూరల్ ఎస్సై లింగన్న, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , గాండ్ల హరినాథ్ , రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్య కుమార్, లక్ష్మీనారాయణ , సిబ్బంది బ్యాచిమేట్లు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీ చేతి వృత్తిదారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు లింగమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో గీత కార్మికుల సమావేశంలో చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సి.వి. హరి కృష్ణ హాజరై మాట్లాడుతూ గీత పనివాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గీత పనివార్లకు కనీస అవసరాలు గాని కల్పించలేకపోతోంది అన్నారు. గీత పనివార్లకు టిఎఫ్టి లైసెన్సులు ఇవ్వాలని ఈతవనాలకు భూమి కేటాయించాలని కోరారు. టిసిఎస్ లో మెంబర్గా కార్మికులను చేర్చుకోవాలని గీత పనివార్లకు గుర్తింపు కార్డులు కూడా ఎక్సైజ్ వారు వెంటనే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆందోళన సిద్ధమవుతామని గీత పనివాళ్ళు హెచ్చరించారు. జిల్లా కమిటీని ఎన్నిక చేయడానికి ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు సమక్షంలో జిల్లా కమిటీ లో గౌరవాధ్యక్షులుగా కొండప్ప, అధ్యక్షులు సంగమేశ్వర, జిల్లా ఉపాధ్యక్షులు ఈడిగ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఈ. రఘు, సహాయ కార్యదర్శి సూరి, ఉపాధ్యక్షులు శంకరయ్య ఆర్గనైజరు సెక్రెటరీ ఈ సంగప్ప కమిటీ నెంబర్స్ రామకృష్ణ నాగభూషణ, తదితరులు ఎన్నికయ్యారు.



### వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో

# చేర్చడం సమంజసం

### సంఘం సభ్యులతో ప్రభుత్వ విప్ కాలవ.



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** : ఆంధ్రప్రదేశ్ లోని వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితా లో చేర్చాలనే అంశంపై వాల్మీకి, బోయ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జక్కుల శ్రీనివాసులు, వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.సి. అక్కులప్పలు అనంతపురం లోని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు స్వగృహంలో ఆదివారం కలిశారు. ఎస్టీల్లో చేర్చాల్సిన ఆవశ్యకత పై సుదీర్ఘంగా చర్చించారు. 2017 డిసెంబర్ రెండవ తారీఖున అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర క్యాబినెట్ ఎస్టీ ల్లో చేర్చాలనే అంశంపై చర్చించిన విషయాన్ని గుర్తు చేశారు. శాసనసభ ఆమోదంతో కేంద్రానికి, రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా వారికి ప్రత్యేక నివేదిక పంపడం జరిగిందని తెలియచేశారు. అనంతరం కేంద్రం నుండి వాల్మీకి బోయ ఎస్టీ పునరుద్ధరణ అంశం పై కొన్ని ప్రశ్నలు వేసి నివేదిక పంపాలని రాష్ట్రాన్ని కోరడం జరిగిందని వివరించారు. ఆ ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు త్వరితగతిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి రిజిస్టర్ ఆఫ్ జనరల్ ఇండియా వారికి పంపాలని, అలాగే ఆ ప్రశ్నలకు సంబంధించిన ఏ విధంగా సమాధానం ఇవ్వాలి అనే అంశం మీద జీవోలతో కూడినటువంటి సమాచారాన్ని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు అందజేయడం జరిగింది. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ అంశంపై తనవంతు బాధ్యత తప్పక నిర్వర్తిస్తానని సంఘం సభ్యులకు కాలవ భరోసా ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రస్తుతం చంద్రబాబు ఉన్నందున సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఏపీ విబిఎస్ అధ్యక్షులు మాధవయ్య ఏపీ వి బి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కేశవులు భాగ్యరాజు శ్రీనివాసులు, కర్నూలు జిల్లా ఏపీ వి బి ఎస్ అధ్యక్షులు గౌరీశ్వర్ నాయుడు చిత్తూరు జిల్లా నాయకులు మహేష్ , ఈశ్వరుడు, లోకేష్, వాల్మీకి యువత పాల్గొన్నారు.

### చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక

# వ్యాపారులకు నమ్మకం వచ్చింది

### అజంతా షూహౌస్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

### గత ఆరు నెలల్లో అనేక షోరూమ్స్ నగరానికి రావడం శుభ పరిణామం

### ఇక్కడ వ్యాపారులకు పూర్తి స్వేచ్ఛా, సహకారం ఉంటుందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** : చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రానికి అనేక పెట్టుబడులు రావడమే కాకుండా అనంతపురం నగరం వంటి ప్రాంతాల్లో కూడా వ్యాపార సంస్థలు ప్రారంభమవుతున్నాయని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని సుభాష్ రోడ్ లో చెన్నైకి చెందిన చెందిన అజంతా షూ హౌస్ ను, ఆ సంస్థ ఎండి రమేష్, డైరక్టర్ గోపి కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ సత్య ప్రకాష్, శ్రీ పాద వేణు లతో ప్రారంభించారు. నగరంలోని పలువురు ప్రముఖులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ చెన్నైకి చెందిన అజంతా కంపెనీ వారు నగరంలో 10వ షోరూమ్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ వ్యాపారాలు చేసుకునే వారికి పూర్తి స్వేచ్ఛా, సహకారం మా వైపు నుంచి ఉంటుందన్నారు. గత ఆరు నెలల్లో వ్యాపారాలు చేసే వారికి ఒక నమ్మకం ఏర్పడిందని అందుకే నగరంలో పెద్ద ఎత్తున షోరూమ్స్ ప్రారంభిస్తున్నారని అన్నారు. అనంతపురం జిల్లా కరవు ప్రాంతమని.. అయితే ఇక్కడ విద్యా సంస్థలకు, విద్యావంతులకు లోటు లేదన్నారు. కానీ నిరుద్యోగ సమస్య కూడా ఎక్కువ ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇక్కడ వ్యాపారాలు ప్రారంభించే వారు స్థానికులకే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. నగరంలో ఎవరైనా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకోవచ్చుని.. మా వైపు నుంచి పూర్తిస్థాయిలో సహకారం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

### శిరివరంలో ఘనంగా కోడి రంగనాథ స్వామి రథోత్సవం



**లేపాక్షి ,మేజర్ న్యూస్:** లేపాక్షి మండల పరిధి లో శిరివరం గ్రామంలో వెలసిన కోడి రంగనాథ స్వామి బ్రహ్మ రథోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం దేవాలయంలో స్వామి వారికి అభిషేకాలు, పూజలు, హెూమాలు ఆలయ అర్చకులు నిర్వహించారు. అదేవి ధంగా అలంకరిం చబ డిన స్వామి రథోత్సవంకు శ్రాస్త్రో క్తంగా హెూమాలు, పూజలను అర్చకులు నిర్వహించారు.అనంతరం స్వామి వారిని గ్రామపెద్దలు సమక్షంలో పల్లకి సేవలో రథోత్సవం వరకు తీసుకు వచ్చి కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మహా మంగళహారతిని ఇవ్వగా.. రథోత్స వంను స్థానిక ప్రజలతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు లాగారు. దేవాలయం నుండి నాగుల కట్ట వరకు మేళతాళాలతో, కోలాటాలు, వీర భద్రుని వేషదారణల్లో పురవీధుల గుండా స్వామి వారిని ఊరేగింపు చేశారు. గ్రామంలోని ప్రజలే కాకుండా మానేపల్లి, చట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, కర్ణాటక ప్రాంతం నుండి విచ్చేసిన భక్తులు అరటి పండుకు ధవనం చిక్కించి స్వామి రథోత్సంకు విసిరి వారి భక్తిని చాటుకున్నారు. 11.30 గంటలకు ప్రారంభమైన రథోత్సవం 2 గంటల వరకు ఊరేగింపు చేసారు. అనంతరం రథోత్స వంను అక్కడే నిలిపి పూజలు చేసుకు న్నారు. అయితే రథోత్సవంకు విచ్చేసిన భక్తులకు అన్నదానం చేసారు. ఈ కార్య క్రమంకు గ్రామ సర్పంచ్ నేత్రావతి టిడిపి కన్వీనర్ జయప్ప, ఎంపిటిసి సభ్యురాలు నాగమణి, లేపాక్షి ఆలయ కమిటి చైర్మర్ కరణం రామానందన్, మాజీ ఎంపీపీ ఆనంద్, ఇతరులు గ్రామ ప్రజలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



### ఢిల్లీలో కమలం వికసించిన వేళ..

# కనేకల్లులో సంబరాలు

**కనేకల్లు, మేజర్ న్యూస్** : కణేకల్ పట్టణంలో బిజెపి మండల అధ్యక్షులు తిప్పేస్వామి మరియు అసెంబ్లీ కన్వీనర్ ఈరోజీ రావు సమక్షంలో ఢిల్లీలో బిజెపి పార్టీ ఘనవిజయం సాధించినందుకు కనేకల్ పట్టణంలో ఆదివారం సంబరాలు జరుపుకున్నారు. సందర్భంగా భారత జనతా పార్టీ కనేకల్ మండల అధ్యక్షులు కురువ తిప్పేస్వామి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ప్రజలు ఎప్పుడు సహాయకారిగా ఉంటారని తెలియజేయడానికి ఢిల్లీ ఎన్నికలు ఉదాహరణ అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని రాష్ట్రాలలో బీజేపీ అధికారం చేపడుతుంది అని ఢిల్లీ లో బీజేపీ ని విజయవంతం చేసిన ప్రజలకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. తరువాత పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కలిసి పట్టణంలోని చిక్కనేశ్వర దేవాలయం కూడలి వద్ద బాణసంచ కాల్చి, స్వీట్స్ పంచి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కణేకల్ మండల అధ్యక్షులు తిప్పేస్వామి, అసెంబ్లీ కన్వీనర్ ఈరోజీ రావు, జిల్లా ఉప అధ్యక్షులు మల్లారెడ్డి, కణేకల్ మాజీ అధ్యక్షులు మల్లయ్య చౌదరీ, కిసాన్ యువమోర్చ చిక్కన్న, సీనియర్ నాయకులు మీసాల రవి, నాగభూషణం, ఎర్రిస్వామి రెడ్డి మరియు బీజేపీ పార్టీ ముఖ్య కార్యకర్తలు క్రాంతికుమార్ యాదవ్, రాచర్ల రమేష్, హరిజన బసవరాజు, అనిల్‌కుమార్ యాదవ్, చిన్న సంతోషకుమార్ తదితరులు పాల్గొన్నారు.



### సంగమేశ్వర స్కూల్ అధినేత లోక్ నాథ్ కుమారుడి రిసెప్షన్‌కు హాజరైన శ్రీధర్ చౌదరి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కూడేరు శ్రీ సంగమేశ్వర పాఠశాల అధినేత లోక్ నాథ్ కుమారుడు వివాహ రిసెప్షన్ ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో టిడిపి కూడేరు మండల కన్వీనర్ మురళి, మండల ప్రధాన కార్యదర్శి గుండా శివయ్య, టి ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి రోలర్ నాగరాజు, కూడేరు మండల నాయకులు పుట్ట నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన..

### టీడీపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారుపు శ్రీధర్ చౌదరి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కూడేరు మండలం హల్లి గ్రామానికి చెందిన బోయ ఎర్రిస్వామి కుమారుడు బాలక్రిష్ణ వివాహానికి ముఖ్య అతిథిగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారుపు శ్రీధర్ చౌదరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. శ్రీధర్ చౌదరి తో పాటు టీడీపీ మండల కన్వీనర్ చోళసముద్రం మురళి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గుండా శివయ్య, టీడీపీ మండల నాయకులు జయ ప్రకాష్ గౌడ్, టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షుడు రోలర్ నాగరాజు, పుట్టా నరేష్, బాట వెంకటేష్, ఎంఎంహల్లి డీలర్ రాజు, పొట్టిచేరువు వెంకటప్ప, జయపురం సంగప్ప, పరందామ, నాగభూషణం, ఓబులపతి, ఎర్రిస్వామి రెడ్డి, లక్ష్మీన్న, టీచర్ అక్కులప్ప, అరవకూరు సంగప్ప తదితరులు ఉన్నారు.

### నేడు జాతీయ నులిపురుగుల

# నిర్మూలన కార్యక్రమం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** జాతీయ కుటుంబ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదేశానుసారం, కమిషనర్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు అనంతపురం జిల్లా కలెక్టర్ మరియు మ్యాజిస్ట్రేట్ వారి సూచనల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరంల వయస్సు గల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన కోసం రేపు అనగా 10-2- 2025 వ తేదీన ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలు మధ్యాహ్న భోజన అనంతరం అంగన్వాడి కేంద్రాలు, మరియు అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాలయాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, జూనియర్ కళాశాల మరియు డిగ్రీ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని విద్యార్థులకు మరియు బడిబయట పిల్లలకు కూడా మొత్తం 6,08,529 మాత్రలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు మరియు ప్రైవేటు విద్యాశాఖ అధికారులు పూర్తిగా సహకరించి ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇప్పించి నులిపురుగుల రహిత ఆంధ్రప్రదేశ్ గా నిర్మించే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి కోరుతున్నారు. "ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగులను నిర్మూలిద్దాం"



## షకీల్ షఫీ పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** అనంతపురం కు చెందిన షకీల్ షఫీ అనే వ్యక్తి జామియా మసీద్ ముతవల్లి అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముతవల్లి అసోసియేషన్ అధ్యక్షుడు అని చెప్పుకుంటూ.. సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటూ తిరిగే ఆయన ప్రసిద్ధి చెందిన కడప అమీన్ పీర్ దర్గా, పీఠాధిపతి పై దుష్ప్రచారం చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆయనపై కేసు నమోదు చేయాలని కోరుతూ ఆదివారం ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో అమీన్ పీర్ దర్గా శిష్య బృందం కొండకమర్ల ఆరిపుల్లా, పొగాకు శాన్వాజ్, ఖాన్, కొలిమి షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడతున్న వైసీపీ నాయకుడు ఫక్రుద్దీన్.

### పరామర్శించిన నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప, నాయకులు.



**మడకశిర, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణానికి చెందిన వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు పక్రుద్దీన్ అనారోగ్యం తో బాధపడుతూ కర్ణాటక రాష్ట్రం తుమకూరు లో చికిత్స తీసుకుని, తన నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసులున్న వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప ఆదివారం పట్టణంలోని పక్రుద్దీన్ నివాసం వద్దకు చేరుకొని ఆయనను పరామర్శించారు. అనంతరం పక్రుద్దీన్ ఆరోగ్య పరిస్థితులను వారు అడిగి తెలుసుకున్నారు.వైస్సార్సీపీ పార్టీ నా యకులకు అన్ని విధాల తోడుగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని ఆయ నకు ఈరలక్కప్ప సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మా ని పల్లి మూర్తి, కురుబ శేషు, జిబి ఉల్లా, అరుణ్ భాష, నరసింహ, అంజలి, రంగనాథ్, శివరాజ్, యంజారప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మణి రవి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనంతపురం వాసి మని రవి వాల్మీకి నియమితులయ్యారు. ఈ మేరకు నేడు వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షుడు బోయ విక్రం నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. మణి రవి వాల్మీకి గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లా వాల్మీకి బోయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షుడిగా కూడా పని చేసారు. వాల్మీకి బోయల కోసం అనంతపురం జిల్లాలో అనేక పోరాటాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మణి రవి మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోయ విక్రమ్ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి నాయుడు బోయ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసరావు కు బోయ మణి రవి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై రాష్ట్ర నాయకత్వం ఉంచిన నమ్మకానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. వాల్మీకి బోయాలను ఎస్టీ జాబితాలో చేర్చడంలో తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

### ఏపీలో ఎస్సీ వర్గీకరణను

## త్వరగా అమలు చేయాలి

### - జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** తాము అధికారంలోకి వస్తే జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని 2024 ఎన్నికల మేనిఫెస్టో ద్వారా ఎన్డీఏ కూటమి మాదిగలకు ఇచ్చిన హామీ మేరకు తక్షణం వర్గీకరణ అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఇఎఫ్) జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని డా బిఆర్ అంబేద్కర్ భవన్ లో జరిగిన గుంతకల్లు నియోజక వర్గ మాదిగ ఉద్యోగుల సమాఖ్య సమావేశం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.రామాంజినేయులు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎంఇఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, అతిథులుగా ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, ఎమ్మార్పీఎస్ గుంతకల్లు మండల ఇన్ ఛార్జ్ నరసింహులు, ఎంఇఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. అశోక్ కుమార్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగాబండారు శంకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఏర్పాటైన రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య కమీషన్ నివేదికను త్వరగా ప్రభుత్వానికి అందజేయాలని, తద్వారా వెంటనే వర్గీకరణ అమలయ్యే విధంగా చొరవ చూపాలని అన్నారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు ప్రక్రియలో మాదిగ, మాంగ్, మహర్, నేతకాని తదితర ఉప కులాలకు వారి జనాభా దామాషా ప్రకారం ఇవ్వకుండా అన్యాయం చేసిందని అన్నారు. మాదిగ, ఉప కులాలకు 11% రిజర్వేషన్ దక్కాల్సి ఉండగా 9% మాత్రమే ఇచ్చి అన్యాయం చేశారని అన్నారు. ఇలాంటి తారతమ్యాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో చోటు చేసుకోకుండా అన్ని ఉపకులాలకు జనాభా ప్రకారం వాటా ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టాలని, తద్వారా 75 సంవత్సరాలుగా నష్టపోతున్న మాదిగలకు తగిన న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ గుంతకల్ పట్టణ శాఖ గౌరవాధ్యక్షులు బి, వీర రాజు, అధ్యక్షులు మణిభూషణ్, ప్రధాన కార్యదర్శి జి మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ వై, రామదాసు, అదనపు ప్రధాన కార్యదర్శి ముండ్ల మల్లయ్య, సహ అధ్యక్షులు రామకృష్ణ, ఎస్సీ ఎస్టీ ప్రెసిడెంట్ బి మనోజ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిప్పగిరి లక్ష్మీనారాయణ, బాలాంజనేయులు, రిపోర్టర్ టి, ఆనందరాజు ఉపాధ్యాయులు రాజ్ కుమార్, ఎల్లన్న, హనుమంతు ఎంఈఎఫ్ కార్యకర్తలు, వేణుగోపాల్, జె సరస్వతి, బి వీరేష్, హెచ్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆనందాల కలయిక

### అప్పటి గురువులను ఘనంగా సత్కరించిన పూర్వ విద్యార్థులు

### పాత జ్ఞాపకాలు, కుశల ప్రశ్నలు, ఆత్మీయ పలకరింపులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆమిద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 ఏడాదిలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఒకచోట కలుసుకొని ఆనందాన్ని పంచుకున్నారు. ఆదివారం ఆమిద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు 21 సంవత్సరాల తర్వాత పూర్వపు విద్యార్థులు ఒకచోట కలుసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల్లో స్థిరపడి నివాసముంటున్న వారు ఈ సమ్మేళనానికి హాజరయ్యారు. ఆ రోజుల్లో పాఠశాలలో జరిగిన సంఘటనలు నెమరు వేసుకున్నారు. ఏ ఉపాధ్యాయుడు ఏ విధంగా మందలించేవారు, ఒకరినొకరు చెప్పుకుంటూ సంతోషంగా గడిపారు. పాఠశాలలో వారు కూర్చున్న తరగతి గదుల్లో కలియతిరిగారు. పాత జ్ఞాపకాలను స్మరించుకొని గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం స్థిరపడిన అనుభవాలను ఒకరినొకరు తెలుసుకొని కుశల ప్రశ్నలు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి గురువులను వేదిక మీదకు ఆహ్వానించి గౌరవంగా సన్మానించి వారి నుంచి ఆశీస్సులు అందుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి గురువులు పెరుమాళ్ళు శ్రీనివాసులు, సుధాకర్, నజీర్ సాహెబ్, గంగాధర్, శశికళ, సువర్ణ, శైలజ, బసవరాజు, బాబా ఫక్రుద్దీన్, కృష్ణమూర్తి, గిరిజ లను పూర్వ విద్యార్థులు దృశ్యాలువలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. తమకు చదువులు నేర్పిన అప్పటి గురువులకు నూతన దుస్తులు కానుకగా అందించి వారి నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. 21 సంవత్సరాల అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి గురువులను గుర్తించుకొని గౌరవంగా సన్మానించడం గొప్ప విషయంగా గురువులు కొనియాడారు. అంతకమునుపు ఉదయం ప్రారంభంలో ఉన్నత పాఠశాల ప్రాంగణంలో భారీ ప్రదర్శన చేపట్టారు. అనంతరం ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరుకున్నారు. మధ్యాహ్నం అందరూ కలిసి సహపంక్తి భోజనం ఆరగించారు. తదుపరి పూర్వ విద్యార్థులు అప్పటి గురువులతో బృంద చిత్రాన్ని తీయించుకొని తమ జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.






## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, తెదేపా నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆశీస్సులతో వైద్య శిబిరం

### వజ్రకరూరు మండలం గంజికుంట గ్రామంలో మార్క్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండలం గంజికుంట గ్రామ సచివాలయంలో ఆదివారం అనంతపురానికి చెందిన మార్క్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిబిరానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆశీస్సులతో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఉదయాన్నే తెదేపా వజ్రకరూర్ మండల కన్వీనర్ నూతేటి వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా పార్లమెంట్ కార్యదర్శి సుధాకర్,తెదేపా నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరానికి సుమారు 500 మంది దాకా రోగులు హాజరయ్యారు. బాధితులకు బిపి, షుగర్, ఈసీజీ, 2డి ఎకో లాంటి ఖరీదైన పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. వ్యాధి సమస్య ఉన్నవారిని గుర్తించి సంబంధిత ఆసుపత్రికి వచ్చి ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్యం అందించుకోవాలని గ్రామస్తులకు డాక్టర్ నాగరాజు సూచించారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి ఉచిత గుండె వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున రోగుల తరలివచ్చి గుండె సంబంధిత పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా మార్క్ హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన తెదేపా మండల కన్వీనర్ నూతేటి వెంకటేశులు, పార్టీ జిల్లా పార్లమెంట్ కార్యదర్శి సుధాకర్, గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఆవుల వెంకటేశులు (రైల్వే) ఆవుల ధనుంజయ, ఆవుల వెంకటేశులు, ఆవుల మొరార్జీ, ఆవుల రామకృష్ణ, జంగమ జయేంద్ర, గుజ్జుల నాగరాజు, హాజీ అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## కావేటి ఆసుపత్రిలో నిర్లక్ష్యానికి

# నిండు ప్రాణం బలి








### రోగిపట్ల నిర్లక్ష్యం చేశారని బంధువుల ఆందోళన

### న్యాయం చేయాలని డిమాండ్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగరంలోని అరవింద నగర్ లో ఉన్న కావేటి ఆసుపత్రిలో ఆసుపత్రి నిర్లక్ష్య ధోరణికి నిండు ప్రాణం బలైంది అని కుటుంబ సభ్యులు ఆదివారం సాయంత్రం ఆసుపత్రి ఎదుట నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన నగర శివారులోని పాములాయి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నగరంలోని ఎస్బిఐ కాలనీకి చెందిన బ్రహ్మాచారి అనే వ్యక్తి గాయపడ్డాడు. అతనిని తొలుత ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్య సేవల కోసం నగరంలోని కావేటి ఆసుపత్రికి తరలించారు. అతను చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. అతని తలకు, కాలుకి గాయాలయ్యాయని అయితే ఈ అంశంలో అతనికి గుండె కు సంబంధించిన హార్ట్ స్ట్రోక్ వచ్చి ఎలా చనిపోతాడని వారి కుటుంబ సభ్యులు ప్రశ్నించారు. ఆరవ తేదీ సాయంత్రం చికిత్స కోసం వచ్చిన నేపథ్యంలో శస్త్ర చికిత్స చేయకుడా మూడు రోజులపాటు కాలాన్ని గడిపేసారని దీంతో అతనికి తీవ్రమైన ఇబ్బంది ఎదురైందని వారు ఆరోపించారు. ఆరోగ్యశ్రీ కి సంబంధించి అనుమతి లభించలేదని దీంతో ఆలస్యమైందని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి. ఒక్కసారిగా అతని పల్స్ పడిపోవడంతో వేచి చూసామన్నారు. కానీ నిర్లక్ష్యం కారణంగానే సదరు వ్యక్తి మృతి చెందాడని తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. వారి కుటుంబానికి న్యాయం చేయాలని లేకుంటే తాము పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని వారు హెచ్చరించారు.

#### ఇంచార్జ్ డిఎంహెచ్వో విచారణ

కావేటి ఆసుపత్రి వద్ద బంధువులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో విషయం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి తెలపడంతో ఇంచార్జ్ డిఎంహెచ్వో డాక్టర్ నారాయణస్వామి ఆసుపత్రికి చేరుకొని జరిగిన మొత్తం అంశానికి సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేశారు. తొలుత ఆసుపత్రికి చేరిన సమయంలో అతని ఆరోగ్య పరిస్థితి ఆదివారము ఉదయం మృతి చెందిన సమయానికి సంబంధించి పూర్తి నివేదికలను వారు పరిశీలించారు. ఆయనతోపాటు డెమో త్యాగరాజు, ఎం పి హెచ్ ఈవో గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్. ఆర్.కేబుల్ అగ్ని ప్రమాదాలను తీవ్రంగా తగ్గిస్తుంది..





### భద్రతా, పనితీరుపై అవగాహన కార్యక్రమం

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** ఆర్.ఆర్.కేబుల్ అభివృద్ధి సంస్థ వినూత్న లక్షణాల కలయిక ద్వారా వారి ఉత్పత్తుల భద్రత మరియు పనితీరును గణనీయంగా పెంచుతుంది కంపెనీ ప్రతినిధులు తెలిపారు . పట్టణంలోని సాయి తేజ థియేటర్ ఎదురుగా ఉన్న మినీ ఫంక్షన్ హాల్ నందు ఆర్ పి ఎంటర్ప్రైజెస్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఆర్ఆర్ సంస్థ అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ అలాగే వైర్ అసమానమైన రక్షణ మరియు సామర్థ్యాన్ని అందిస్తుంది. దీని మెల్ట్ గార్డ్ టెక్నాలజీ వైర్ కరగకుండా 900 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలను తట్టుకునేలా చేస్తుంది, అగ్ని ప్రమాదాలను తీవ్రంగా తగ్గిస్తుంది. లోడ్ గార్డ్ టెక్నాలజీ సాంప్రదాయ వైర్లతో పోలిస్తే 103% అధిక కరెంట్ రేటింగ్‌లను అందిస్తుంది, అధిక విద్యుత్ లోడ్‌లను సురక్షితంగా నిర్వహించడానికి వీలు కల్పిస్తుంది. ఫైర్ స్మార్ట్ టెక్నాలజీ స్వీయ-ఆర్పివేసే లక్షణాలను కలిగి ఉంటుంది. మంటలను అదుపు చేయడానికి మరియు నియంత్రించడానికి సహాయపడుతుంది. నీరు, వాతావరణం మరియు రాపిడి నిరోధకత, అలాగే ఎలుకలు మరియు చెదపురుగుల నష్టం నుండి రక్షించే తెగులు-నిరోధక లక్షణాల ద్వారా మన్నిక నిర్ధారించబడుతుంది. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు, వైర్ యొక్క విషరహిత కూర్పు విషపూరిత పొగ పీల్చడం ప్రమాదాన్ని తగ్గిస్తుంది.ఎక్కువ ప్రమాదకర పదార్థాల నుండి విముక్తి పొందిన పర్యావరణ అనుకూల కూర్పు పర్యావరణ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది అని తెలిపారు.